www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 34 గురువారం, జూన్ 18, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




# హర్మూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

## భారత నావికుల రక్షణ మాకు ముఖ్యం

- హర్మూజ్‌పై ఆంక్షలు తొలగించడం ప్రపంచానికి అవసరం
- ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ
- మోడీ తనకు మంచి మిత్రుడు అంటూ మరోమారు ట్రంప్ వ్యాఖ్య



**ప్యారిస్,జూన్ 17 :** హర్మూజ్ జలసంధి వద్ద ఎలాంటి ఆంక్షలు ఉండొద్దని, అక్కడ స్వేచ్ఛా వాణిజ్యం జరగాలని ప్రధాని మోదీ అన్నారు. అక్కడ వేలాది మంది భారత నావికుల భద్రతే తమకు ముఖ్యమని,

మిగతా2లో...

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

## ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

● ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది ● సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు ● అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ● కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం ● ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్



**రంగారెడ్డి,జూన్ 17 :** ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్య మైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎ స్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ. 15 కోట్లతో అంతర్జాతీయ

మిగతా2లో...



# సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,జూన్ 17 :** సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం.

మిగతా2లో...

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

- రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**కరీంనగర్,జూన్ 17 :** ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

మిగతా2లో...

# వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

● అభిమాని చిన్నారి నిరంజన్‌కు పరామర్శ ● వైద్యం కోసం లక్ష రూపాయాల ఆర్థికసాయం ● భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వరంగల్,జూన్ 17 :** ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్ (17)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించారు. బుధవారం హనుమకొండ, హనుమాన్ నగర్‌లోని బాలుడి ఇంటికి వెళ్లారు. బాలుడితో కొద్దిసేపు ముచ్చటించారు. నిరంజన్ కుటుంబానికి పవన్ భరోసా ఇచ్చారు. నిరంజన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష ఆర్థిక సాయం అందించారు. చిన్ననాటి నుంచి మీరంటే ప్రాణం అని చెప్పిన నిరంజన్ మాటలకు పవన్ చలించి పోయారు. నిరంజన్‌ను హత్తుకుని ముద్దాడారు. తను ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ పాటలకు వేసిన డాన్స్‌ల వీడియోలను నిరంజన్.. పవన్‌కు చూపించారు. తిరుమల నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు అందించారు. భద్రకాళి ఆలయంలో పూజ చేయించిన అమ్మవారి వెండి ప్రతిమను నిరంజన్ తల్లిదండ్రులకు అందజేశారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో అభిమానులు పెద్ద సంఖ్యలో బాలుడి ఇంటి దగ్గరికి చేరుకున్నారు. కాగా, నిరంజన్‌కు చిన్నప్పటి నుంచి పవన్ అంటే ప్రత్యేక అభిమానం. ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అతడు తన అభిమాన హీరో

మిగతా2లో...

# రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి..రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్,జూన్ 17 :** రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు,

మిగతా2లో...



# టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

## కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జూన్ 17 :** నీట్-యూజీ రీ-ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు.

మిగతా2లో...

# రాష్ట్రంలో సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే...

● దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది ● జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా.. ● ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం ● సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే ● పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**ఖమ్మం,జూన్ 17 :** రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది

మిగతా2లో...



# రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

- 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన
- గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,జూన్ 17** ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై

మిగతా2లో...

# సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

- బెంగాల్, బిహార్‌లే ఇందుకు నిదర్శనం
- మీడియాతో మంత్రి అజారుద్దీన్ వ్యాఖ్య



**హైదరాబాద్,జూన్ 17 :** 'సర్' ప్రక్రియతో ముస్లింల ఓట్లను తొలగించే అవకాశముందని తెలంగాణ మంత్రి అజారుద్దీన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. 'సర్' అందరి అంశమైనా.. ముస్లింల ఓట్లనే టార్గెట్ చేస్తారని ఆరోపించారు. పశ్చిమబెంగాల్, బిహార్‌లో ముస్లింల ఓట్లు తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

మిగతా2లో...

# హర్మ్యూజ్‌లో ఆంక్షలు ఉండరాదు

(మొదటి పేజీ తరువాయి)

వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ7 సదస్సులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియాలో శాంతి కోసం ట్రంప్ కృషి చేశారని, హర్మ్యూజ్ తెరవడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగిందన్నారు. ఇరు దేశాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం జరగనుందని చెప్పారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనేందుకు కృషి చేసినందుకు అధ్యక్షుడు ట్రంప్‌నకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరువురి నేతల మధ్య కీలక సంభాషణ జరిగింది. ట్రంప్‌తో ప్రధాని మోదీ ఇలా అన్నారు.. 'ప్రపంచానికి హార్ముజ్‌ను తెరవడం అత్యవసరం. సముద్రయాన స్వేచ్ఛను కచ్చితంగా కాపాడాలని.. దానిపై మనం ప్రత్యేక దృష్టి సారించాలని మేము ఎప్పుడూ చెబుతూనే ఉన్నాం. సముద్ర వాణిజ్య రంగంలో లక్షలాది మంది భారతీయ నావికులు ప్రపంచవ్యాప్తంగా వివిధ సముద్రాల్లో విధుల్లో ఉన్నారు. ఇది చాలా ముఖ్యమని నేను భావిస్తున్నాను? ఒప్పందంలో నావికుల భద్రతకు భరోసా లభిస్తుందని.. వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. 'ఫ్రాన్స్‌లో మాకు కొన్ని అద్భుతమైన సమావేశాలు జరిగాయి. ముఖ్యంగా భారత ప్రధాని మోడీతో చాలా మంచి చర్చలు జరిగాయి. మేము వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాం. అమెరికా–భారతదేశం మధ్య చాలా విషయాలు జరుగుతున్నాయి. అమెరికా అత్యుత్తమ స్థితిలో ఉంది. మా ఆర్థిక వ్యవస్థ 19.2 ట్రిలియన్ డాలర్లకు పైగా స్థాయికి చేరుకుంది. మేము కర్మాగారాలను, మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్నాం. ప్రధాని మోదీ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెడుతున్నారు. అక్కడ చాలా ఖర్చు చేస్తున్నారు. ఆ కృషిని మేము అభినందిస్తున్నాం. మోడీ నాకు చాలా కాలంగా మిత్రుడు. మా మధ్య ఎప్పుడూ గొప్ప సంబంధం ఉంది. మీతో కలిసి ఉండటం చాలా సంతోషంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. నాకు భారతదేశం పట్ల చాలా గౌరవం ఉంది. మోడీ ఉన్నంతకాలం భారతదేశం పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. మోడీ ఎప్పుడూ ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ చాలా గట్టి మనిషి అంటూ అభినందించారు.

# వరంగల్ పర్యటనలో పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)



పవన్ కల్యాణ్‌ను కలవాలన్న కోరికను కుటుంబసభ్యులతో వెలిబుచ్చాడు. ఈ విషయం పవన్ వరకు వెళ్లింది. ఆయన తన అభిమాని కోసం హనుమకొండకు వచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన అభిమానిని కలిశారు. అతడికి చెప్పలేనంత సంతోషాన్ని అందించారు. జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ అనే బాలుడు తనకు అభిమాని అని, తనను కలవాలన్న అతడి ఆకాంక్షను తెలుసుకున్న పవన్.. ఉదయం నేరుగా బాలుడి నివాసానికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. తన పర్యటనకు సంబంధించిన ఫొటోలతో 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కొద్ది రోజుల క్రితం వరంగల్ జిల్లా హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు అరుదైన వ్యాధితో పోరాడుతూ నన్ను కలవాలనే ఆకాంక్షను వ్యక్తం చేసిన వీడియోను చూశాను. నిరంజన్ ఆకాంక్షను నెరవేర్చాలని భావించాను. ఈరోజు హనుమకొండలోని అతని నివాసానికి వెళ్లి పరామర్శించాను. అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో అతడి అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు స్ఫూర్తిదాయకం. తీవ్రమైన అనారోగ్య సమస్యల మధ్య నిరంజన్ చూపుతున్న మనోధైర్యం ప్రశంసనీయం. నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. భగవంతుని ఆశీస్సులతో నిరంజన్ త్వరగా కోలుకోవాలి. ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో, మరింత ఉత్సాహంగా చూడాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖకు కృతజ్ఞతలు. తెలంగాణ ప్రజలు నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదాలు, ప్రేమ నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి. నాపై మీ మమకారాన్ని జీవితాంతం నా హృదయాం తరాల్లో నిలుపుకొంటాను' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ ఓ కుక్క పిల్ల బొమ్మ చూపించి దాన్ని పెంచుకోవాలని ఉందని చెప్పగా, కొని పంపుతానని పవన్ హామీ ఇచ్చారు. కుక్కను పెంచుకోవడానికి ఇంటి ఓనర్స్ అనుమతి కావాలని నిరంజన్ తండ్రి చెప్పగా, స్వయంగా ఆ ఇంటి ఓనర్స్‌ని పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రులు వృత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో కాకతీయ ఆసుపత్రి క్యాంటిన్‌లో పని చేసేవాళ్లమని చెప్పగా, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటిన్ పెట్టించాలని జనసేన తెలంగాణ రాష్ట్ర నేతలకు సూచించారు. నిరంజన్ పరామర్శ పూర్తయిన వెంటనే పవన్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట జనసేన నేతలు శంకర్ గౌడ్, శ్రీరామ్ తాళ్లూరి, రాధారం రాజలింగం, ఆర్ కె సాగర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహాలు ఉన్నాయని.. అందరి అపోహాలు తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగి పోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్ఫూర్తినిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరం అన్నారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తాం. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకు మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే విమర్శలు చేశారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్లతో టెండర్లు పిలిచాం. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని ఒకాయన అంటున్నారు.. ఎలా సాధ్యమో చెప్పాలి. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం' అని సీఎం అన్నారు.

# రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ సదుపాయాలపై ఈ సమీక్షలో చర్చించామని తెలిపారు. నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది. రైతాంగాన్ని అదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ కమిషన్ తెలిపింది. అంతేకాక బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపింది.

# రాష్ట్రంలో సంక్షేమం లేదు..అంతా సంక్షోభమే...

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కమీషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్ధ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. మరికొద్ది రోజుల్లో ఎస్ ఐ ఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎల్ఎ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి ప్రమాదకరమంది. 'మీరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. మీలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశం లో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఔఅఖీః) గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగిం చుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు పావెల్ దురోవ్ కూడా ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు హాల్‌టిక్కెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

# రెండోవిడతలో గుడిసెవాసులకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)


గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకతతో చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేయని గుడిసె వాసులకు మరో అవకాశం ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు. రెండో విడతలో 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని వివరించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 వేల ఇళ్లు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు నిర్మిస్తామని.. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 50 వేల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రమాదకర ఇంటి పైకప్పుల మార్పునకు రూ. 2 లక్షల వరకు సాయం అందిస్తామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసంపూర్తిగా వదిలిన ఇళ్లను కూడా ఈ పథకంలో ప్రభుత్వం చేర్చనుందన్నారు. లబ్దిదారుడే ఇంటి నిర్మాణదారడని తెలిపారు. బీఎల్‌సీ విధానంలో నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. పట్టణాల్లో అవసరమైతే జీ ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతి ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వివరించారు.

# సర్‌తో ముస్లిం ఓట్ల తొలగింపు కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలోనూ అలాంటి కుట్రలకు పాల్పడే ఛాన్స్ ఉందని ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మంత్రి అజారుద్దీన్ మాట్లాడారు. 'సర్' అంశంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరి ఓటుని వాళ్లే కాపాడుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. 'సర్'లో తొలగించే ఓట్లతో గెలుపు, ఓటములు ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు. తాను ఎప్పుడూ మాట్లాడినా.. నిజాయితీగా మాట్లాడుతానని మంత్రి అజారుద్దీన్ తెలిపారు. తనకు తెలుగు రాయడం, చదవడం వచ్చు అని వివరించారు. తెలుగులో మాట్లాడటం మాత్రం కొంత ఇబ్బందిగా ఉంటుందని అన్నారు. చిన్నప్పుడు తెలుగులో రాయడం, చదవడం ప్రాక్టీస్ చేసేవాడినని తెలిపారు. తెలుగులో మాట్లాడితే తప్పులు పోతే కొంత ఇబ్బందిగా ఉంటుందని చెప్పారు. తనకు సులువుగా ఉండే భాషలోనే తాను మాట్లాడుతానని అన్నారు. తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అనవసరపు విమర్శలు చేస్తూనే ఉంటాయని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో అద్భుతమైన పాలన అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. విద్యారంగంపై సీఎం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని మంత్రి ఉద్ఘాటించారు. కేసీఆర్ హయాంలో పెండింగ్‌లో పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ని తమ ప్రభుత్వం చెల్లిస్తోందని స్పష్టం చేశారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత చాలామంది పేదలకు సాయపడ్డానని.. పలు సమస్యలు పరిష్కరించానని తెలిపారు. తనకు పబ్లిసిటీపై మోజు లేదని అన్నారు. 200 మందికి పైగా ఆయా సమస్యలు పరిష్కరించాలని తనకు దరఖాస్తులు ఇచ్చారని తెలిపారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించానని మంత్రి అజారుద్దీన్ పేర్కొన్నారు.

# సిఎం రేవంత్‌తో ఈషాసింగ్ భేటీ



**హైదరాబాద్, జూన్ 17 :** మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎస్‌ఎస్‌ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) 2026 పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్ ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.

# ఎస్సీ వర్గీకరణ ఫలాలను అందుకోవడంలో మాదిగ ఉప కులాల విద్యార్థిని విద్యార్థులు ముందు ఉండాలి.

**వంగూరి ఆనందరావు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇంచార్జ్.**







**వరంగల్/ఖమ్మం/జూన్ 17/(పీపుల్స్ న్యూస్)**
వర్గీకరణ జీవో ఫలాలను అందిపుచ్చుకోవడంలో మాదిగ,మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు ముందుండాలని ఎమ్మార్పీఎస్ ఎన్ఎస్పి జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చినారు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా కేంద్రంలోని రెడ్డిపాలెం మరియు సుందరయ్య నగర్ బస్తీలలో వరంగల్ మండల ఇన్చార్జి గంగారపు మల్లన్న అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన విద్య చైతన్య సదస్సులో ఆనందరావు మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి దేశంలో అనేక అలుపెరగని ఉద్యమాలను నిర్వహించి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ ఉపకులాల విద్యార్థిని విద్యార్థులు అందిపుచ్చుకోవాలని అదేవిధంగా మాదిగ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉప కులాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బడిబాట మానివేసిన పిల్లల్ని మరలా బడిలో చేర్పించి మధ్యలో చదువులు ఆపేసిన పిల్లల్ని మరల చదువులలో కొనసాగే విధంగా వారు ప్రత్యేక శ్రద్ధను పెట్టి పిల్లల్ని చదివించుకునే కాడ ఎంతటి అడ్డంకులు నైనా ఎదుర్కొని వారిని చదువుల్లో కోన సాగే విధంగా ప్రత్యేక శ్రద్ధ తల్లిదండ్రులు వహించాలని ఆయన కోరారు జులై ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని వచ్చే నెల జూలై 7వ తేదీ నాటికి ఎంఆర్పిఎస్ ఆవిర్భావించి 32 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శు భ సందర్భంలో మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు విద్యార్థిని విద్యార్థులు మాదిగ పల్లెలో ఉపకులాల పల్లెలో బస్తీలలో జెండా దిమ్మలు లేని గ్రామాలలో బస్తీలలో నూతన జండా దిమ్మె లను నిర్మించుకొని ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్స వాలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చినారు ఈ సదస్సులో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు కన్నూరి చంద్రశేఖర్ మాదిగ, వరంగల్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కన్నబోయిన ప్రమోద్ మాదిగ, రెడ్డిపాలెం మరియు సుందరయ్య నగర్ బస్తీలలో గ్రామ కమిటీల నాయకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు దేవదానం, నవీన్ మాదిగ, ఇస్సాకు మాదిగ, రమేష్ మాదిగ,లింగయ్య చిన్న, వజ్ర కొమరమ్మ,శోభ, అరుణ,బన్ను,సంగీత, సాన్విక,చరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఘన సత్కారం



**కమలాపూర్, జూన్ 17** కమలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హాజరై, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన మౌటం లక్ష్మీ, సుధాకర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు లక్ష్మీ, సుధాకర్ మాట్లాడుతూ తమకు సొంత ఇంటి కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబులకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి, వార్డు సభ్యుడు మౌటం రమేష్, గంధసిరి బిక్షపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి,మౌటం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్ కళ్యాణ్



**హసన్ పర్తి జూన్ 17** హనుమకొండకు చెందిన అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న 17 ఏళ్ల అభిమాని నిరంజన్‌ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల కోసం రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేయడంతో పాటు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు. నిరంజన్ ఆరోగ్యం కోసం వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తానని తెలిపారు. అలాగే కుటుంబ జీవనోపాధికి సహాయపడేలా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులకు సూచించారు.

# ఓ సార్లు,లీడర్లు,.... గీ రోడ్డు జర ఎయుర్రి బాంచన్.





**ఖమ్మం/గువ్వలగూడెం/అంబేద్కర్ నగర్/జూన్17/(పీపుల్స్ న్యూస్)**
గి రోడ్డు చింతూరు, వాజేడు, ఏజెన్సీ రోడ్డు అనుకుంటున్రు గట్ల అయితే మీరు బురదల కాలిసినట్టే, గిది మన ఖమ్మం కూత వేటు దూరంల గువ్వల గూడెం లో, అంబేద్కర్ కాలనీ రోడ్డు,జనాలు పరేషాన్ అవుతుండ్రు, గీ రోడ్డు వర్షం వస్తే మొకాళ్ల లోతు బురద మయం ఐతాశీది . పబ్లిక్ నడవలేక పోతుండ్రు, పసిపిల్లలు పరేషాన్ అవుతుండ్రు,పశువులు సూత దిగబడుతున్నయ్, బండ్లు సుత బురద లో ఇరు కుతున్నయ్, నడిమిట్లకి రోడ్ ఏసి, అధికారులు చేతులు కడుక్కుంన్రు, ఆ టెంక గి రోడ్డు భరిబాత్ చేసింఢ్రు, ఊర్ల అన్ని రోడ్లు మస్తు వేసింఢ్రు, గీ అంబేద్కర్ కాలనీ రోడ్డు ఇ డిచిపెట్టింఢ్రు,ఓ సార్లు, లీడర్లు, గిప్పుడు ఆనకాలం అచ్చింది, జర మా అంబేద్కర్ కాలనీ రోడ్డును సాఫ్ జట?యూర్రి బాంచన్, అని పబ్లిక్ కోరుతున్రు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు.







**కుత్బుల్లాపూర్,జూన్ 17 (పీపుల్స్ న్యూస్) :**
కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా షాపూర్నగర్లోని ఆయన నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన నివాసానికి చెరుకుని జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రాష్ట్ర దళిత సేన మైనార్టీ ప్రెసిడెంట్ జాంగిర్ హుస్సేన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అదేవిధంగా ప్రజలకు సేవలు చేస్తూ ఉన్నత పదవులు తగ్గించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఉస్మాన్ హుస్సేన్, సయ్యద్ హైదర్ హుస్సేన్, షేక్ జాంగిర్, సయ్యద్ మతిన్, జబ్బర్, బురాన్, సాబీర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పురస్కారం అందుకున్న మడే రాజేష్.

**బెల్లంపల్లి జూన్ 18.**



పేద విద్యార్థుల చదువులకు అవసరమయ్యే ఆర్థిక సహకారం, మరియు కోవిడ్ మహమ్మారి సమయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను, గుర్తించిన ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ సంస్థ వారు, ఈ ప్రతిష్టాత్మక గౌరవ డాక్టరేట్ ను మడే రాజేష్ కు ఇచ్చేందుకు ఎంపిక చేశారు. బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామానికి చెందిన మడే రాజేష్ కి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందించేందుకు, హైదరాబాదులోని బొగ్గులకుంట సరస్వతా పరిషత్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేష్ కు, డాక్టర్ గూడూరు చిన్నారెడ్డి, యాదగిరి గౌడ్,లు సరిత అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, అవార్డ్ అందుకోవడం తో తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్ లో మరిన్ని ప్రజా ఉపయోగా, సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. రాజేష్ కు అవార్డ్ రావడంతో గ్రామస్తులు, మిత్రులు, అభినందనలు తెలిపారు.

# హనుమకొండలో ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

**- 31 వేలకుపైగా విద్యార్థుల అప్‌డేట్లు పెండింగ్**



**హనుమకొండ జూన్ 17**
హనుమకొండ జిల్లాలో 5 నుంచి 17 సంవత్సరాల వయస్సు గల విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ కార్యక్రమాన్ని వేగవంతం చేసేందుకు ఆధార్ సేవా కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల వేలిముద్రల నమోదును నిర్వహించేందుకు 22 ఆధార్ కిట్లను కేటాయించగా, ప్రస్తుతం 13 బృందాలు విధుల్లో చేరాయి. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చిన్ననాట నమోదు చేసిన ఆధార్ వివరాలను 17 సంవత్సరాల లోపు మళ్లీ బయోమెట్రిక్ అప్‌డేట్ చేయాల్సి ఉండటంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లాలో గత ఏడాది నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, ప్రస్తుతం 31,052 మంది విద్యార్థుల అప్‌డేట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ ఆదేశాల మేరకు ఆధార్ కిట్లు అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శించి విద్యార్థుల బయోమెట్రిక్ నమోదును నిర్వహించనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ రఘు చంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాట్రానిక్స్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ గజబింకర్ యశ్వంత్, విద్యాధరి హైస్కూల్ కరస్పాండెంట్ వై. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ అపర్ణ, ఆధార్ ఆపరేటర్ జి. భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఆధార్ సేవా కేంద్రం విద్యార్థులు, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందుతాయని వారు పేర్కొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ కి లైసెన్స్ లేకుంటే కఠిన చర్యలు:

**ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ విజయ్ కుమార్ హెచ్చరిక**
**కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్ నిబంధనలు అమలు చేయాలి**






**హైదరాబాద్ , క్రైమ్ బ్యూరో, జూన్ 17 (పీపుల్స్ న్యూస్) :**
తెలంగాణ రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యే పీఎస్ఏఆర్ఏ లైసెన్స్ లేకుండా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలను నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ఇంటెలిజెన్స్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ , ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ అథారిటీ నియంత్రణాధికారి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. లక్డీకాపూల్‌లోని ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ప్రధాన కార్యాలయంలో వివిధ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల ఓనర్స్ అసోసియేషన్ల ప్రతినిధులతో ఒక కీలక సమావేశం నిర్వహించారు. ఇంటెలిజెన్స్ ఏడీజీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉన్నత స్థాయి సమావే శంలో ఇంటెలిజెన్స్ సెక్యూర్టీ విభాగం ఓఎస్డీ వి. కమలాసన్ రెడ్డి , డీసీపీ కూకట్పల్లి రితురాజ్ , అడ్మిన్ ఏజెన్సీ ఎస్పీ జి. చక్రవర్తి పాల్గొన్నారు. అలాగే సెక్యూరిటీ సిబ్బంది కార్మిక నిబంధనలు, వేతనాల పర్యవేక్షణపై చర్చించేందుకు కార్మిక శాఖ తరఫున అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి. సుమతి గోపాల్ దాస్ ప్రత్యేకంగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల ఓనర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు, అధ్యక్షులు ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్ సెక్యూరిటీ రంగాన్ని నియంత్రించే కీలక అధికారిగా, అధికారుల సమక్షంలో అసోసియేషన్ల ప్రతినిధులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, అడిషనల్ డీజీ పలు కీలకమైన ఆదేశాలు , భద్రతా మార్గదర్శకాలను జారీ చేశారు.

**లైసెన్స్ లేకుంటే జరిమానాలు**
కేంద్ర ప్రభుత్వ 'ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ (రెగ్యులేషన్) యాక్ట్ -2005' తెలంగాణ ప్రభుత్వ జీవో నంబర్ 43 ప్రకారం ప్రతి ఏజెన్సీకి లైసెన్స్ తప్పనిసరి. గతంలో కొందరు ప్రాపర్ లైసెన్స్ లేకుండానే గార్డులను, సూపర్‌వైజర్లను నియమించినట్లు ఇంటెలిజెన్స్ విభాగం గుర్తించిందని, ఇకపై నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**కచ్చితంగా పోలీస్ వెరిఫికేషన్ చేయాలి:**
ఇటీవల కాలంలో కొందరు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు నేరాల్లో పాల్గొన్న సంఘటనలు వెలుగుచూడటంపై అడిషనల్ డీజీ ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీల యజమానులు తాము నియమించుకునే ప్రతి సిబ్బంది యొక్క పూర్వాపరాలను, నేర చరిత్రను పోలీస్ వెరిఫికేషన్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించి వారికి 21 రోజుల బేసిక్ ట్రైనింగ్ పొందిన తర్వాతే విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు.

**కార్మిక నిబంధనలు పాటించాల్సిందే:**
సెక్యూరిటీ గార్డుల శ్రమను దోపిడీ చేయకుండా, ప్రభుత్వం నిర్దేశించిన కనీస వేతన చట్టాలు, ఈఎస్ఐ , పీఎఫ్ వంటి సౌకర్యాలను యజమానులు ఖచ్చితంగా కల్పించాలని అధికారులు సూచించారు. ఈ నిబంధనల అమలును కార్మిక శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుందని స్పష్టం చేశారు.

**పోలీసులకు కళ్ళు, చెవులుగా వ్యవహరించాలి:**
క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది స్థానిక పోలీసులకు కళ్ళు, చెవులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. తమ పరిధిలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు.

**అసోసియేషన్ల సమస్యల పరిష్కారానికి హామీ**
ఈ సమావేశంలో పాల్గొన్న సెక్యూరిటీ ఏజెన్సీల ఓనర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు తమ లైసెన్సింగ్ ప్రక్రియలు, లైసెన్స్ పునరుద్ధరణ, ఆన్‌లైన్ పోర్టల్ , కార్మిక నిబంధనలు జీతాలకు సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై సానుకూలంగా స్పందించిన విజయ్ కుమార్, పరిపాలనా పరమైన సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం నడుచుకునే ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు పోలీస్, ఇంటెలిజెన్స్ కార్మిక శాఖల తరఫున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు.

# ముత్తారం మండల గ్రామాల అభివృద్ధికి కోటిరూపాయల నిధులు మంజూరు



**ముత్తారం, జూన్ 17**
పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.1 కోటి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, పంచాయతీ భవనాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.
ఈ సందర్భంగా ముత్తారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. మంజూరైన నిధుల్లో అడవి శ్రీరాంపూర్‌కు రూ.10 లక్షలు, దర్యాపూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు, హరిపురంకు రూ.5 లక్షలు, ఇప్పలపల్లికి రూ.10 లక్షలు, జిల్లేళ్లపల్లికి రూ.5 లక్షలు, కేశనపల్లికి రూ.10 లక్షలు, మచ్చుపేటకు రూ.5 లక్షలు, మైదంబండకు రూ.10 లక్షలు, పారుపల్లికి రూ.10 లక్షలు, పోతారంకు రూ.5 లక్షలు, సీతంపేటకు రూ.5 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో గ్రామాల్లో రహదారులు, భవన వసతులు మెరుగుపడి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకుమండల సర్పంచుల ఫోరం, ప్రజాప్రతినిధులు, ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించవచ్చు

**- తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు**







**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 17 (పీపుల్స్ న్యూస్):**
ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రహదారి ప్రమాదాలను నివారించవచ్చని తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. శంకర్ రాజు అన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్-1, మల్కాజిగిరి కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం తిరుమలగిరిలోని హ్యుందాయ్ షోరూమ్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అతివేగంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్‌ల వినియోగం, లేన్ క్రమశిక్షణ పాటించడం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా అనుసరించడం తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనలు , రహదారి భద్రతపై చురుకుగా స్పందించి, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ట్రాఫిక్ పోలీసుల అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ రహదారి భద్రతకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న వారి నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. సర్దార్ నాయక్, అదనపు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. రమణయ్య, హ్యుందాయ్ షోరూమ్ మేనేజర్, షోరూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ.



**జూన్ 17 పెద్దపల్లి**
జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు పెద్దపల్లి మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమంపై శిక్షణ బుధవారం అమర్‌చంద్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, తహసీల్దార్ రాజయ్య పాల్గొని కార్యక్రమం అమలు విధానం, ఓటరు వివరాల సేకరణ, పరిశీలన, నమోదు ప్రక్రియలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి, ప్రతి అర్హుడి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో శిక్షకులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల వందలాది మంది కి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన అవకాశం గా భావిస్తాం

**- సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు**





**కుత్బుల్లాపూర్, జూన్ 17 (పీపుల్స్ న్యూస్) :**
ప్రతి నెల వందలాది మంది కి సహాయం చేయడం దేవుడు ఇచ్చిన అవకాశం గా భావిస్తామని సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు అన్నారు. కింగ్డమ్ ఆఫ్ క్రైస్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో అర్థాన్ థా డిసైబుల్ జగన్ గూడ అలియాబాద్ ఆశ్రమము లో 350 మంది అనాథలు మానసిక రోగులు కు 2 నెలలు కి సరిపోయే సరుకులు 60,000 వేల రూపాయల వరకు సరుకులు ఇవ్వడం జరిగింది ఆశ్రమ నిర్వాహకులు ఆరోగ్య మేరీ మాట్లాడుతూ కె సి ఎం సొసైటీ వారు ఇలాంటి సహాయం చేయడం చాలా సంతోషంగా ఉంది అని సహాయం చేసిన కె సి యం ఎన్ జి ఓ సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు కు సొసైటీ సభ్యులు కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కె సి యం ఎన్ జి ఓ సొసైటీ ఆధ్వర్యం లో ఇలా అనేకులకు ఆహారం అందించడం మా బాధ్యతా గా భావిస్తామన్నారు. రానున్న రోజులో ఇంకా గొప్పగా సమాజం లో సహాయం అందచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆశ్రమము నిర్వాహకులు చేస్తున పరిచర్య నీ కొనియాడారు ఈ కార్యక్రమలో సహకరించిన సొసైటీ సభ్యులు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బిషప్ క్రీస్తురాజు, కోశాధికారి శకుంతల, ఆంథోనీ ఫాథర్, ధనరాజ్ బ్రదర్, ప్రభాకర్ రెడ్డి . బ్రదర్, ఎనయా డేవిడ్, ప్రభాకర్,సువర్ణ, ఎస్తేర్, రాణి, స్వర్ణ, యేసుబాబు, అంజనీ, లిల్లీ,లక్ష్మి, పద్మ, సత్తిబాబు, నరేష్, దివ్య, కుమార్, ప్రకాశ్,జీవన, ప్రవీణ్, అరుణ్, ఉదయ్, అశోక్, గీత,మేరీప్రసన్న, స్నేహిత, నిత్య, రియన్, కె సి ఎం సొసైటీ సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు

# ప్రజా సేవలను మెరుగుపరిచేందుకు మల్కాజిగిరి కమిషనర్ క్యాంప్ కార్యాలయం ప్రారంభించాం

**- డీజీపీ సి.వి. ఆనంద్.**











**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 17 (పీపుల్స్ న్యూస్):**
ప్రజా సేవలను మెరుగుపరిచేందుకు మల్కాజిగిరి కమిషనర్ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించామని డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. బుధవారం కొత్త మల్కాజిగిరి కమిషనర్ క్యాంప్ కార్యాలయాన్ని ఆయన తో పాటు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు యంత్రాంగానికి, పౌరులకు మధ్య వారధిగా నిలవాలనే ప్రాథమిక లక్ష్యంతో ఈ కొత్త క్యాంప్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యాలయం సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు సమీపంలోని మల్కాజిగిరి జోనల్ కార్యాలయ ప్రాంగణంలో ఉందన్నారు. పోలీసుల అందుబాటును, పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ఒక కీలక అడుగు వేశారన్నారు. కమిషనరేట్ పరిధిని వికేంద్రీకరించడం ద్వారా, నివాసితులకు ప్రజా సేవలు సులభంగా అందేలా, ప్రధాన కార్యాలయానికి సుదూర ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేకుండా ఈ సదుపాయం రూపొందించబడిందన్నారు. నేరెడ్మెట్ వద్ద. ఈ సౌకర్యం మల్కాజిగిరి జోన్ ,ఉప్పల్ జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు పరిపాలనా సౌలభ్యాన్ని, సమన్వయాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఈ క్యాంప్ కార్యాలయం ఒక కేంద్రీకృత పర్యవేక్షక కేంద్రంగా పనిచేస్తూ, ఈ రెండు జోన్లలో విస్తరించి ఉన్న మొత్తం 11 పోలీస్ స్టేషన్లపై ఆదేశాలు, నియంత్రణను క్రమబద్ధీకరిస్తుందన్నారు. ఇది క్షేత్రస్థాయి అధికారులకు, ఉన్నతాధికారులకు మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తూ, ప్రజల సమస్యలను మరింత వేగంగా, సున్నితంగా పరిష్కరించేలా చూస్తుందన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి , కలెక్టర్ ఉ డీఎం టి. వినయ్ కృష్ణ రెడ్డి , హైదరాబాద్ కమిషనర్ ఎ.వి. రంగనాథ్ , మల్కాజిగిరి జోన్ అడ్మిన్ డీసీపీ, మల్కాజిగిరి ట్రాఫిక్ డీసీపీ తదితర అధికారులు హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తూ,

**- మానవ హక్కుల కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి.**
**- న్యాయవాది వంగల ఉమాదేవి.**





**బెల్లంపల్లి : జూన్ 18.**
అంర్జాతీయ మానవ హక్కుల కాన్ఫిడిరేషన్ బెల్లంపల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ గా నియమితులైనబెల్లంపల్లి 28 వ వార్డ్ చెందిన అరెల్లి సురేష్,ను స్థానిక ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ వంగల ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మిత్రులు, ఆక్స్ఫర్డ్ పాఠశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయవాది, పాఠశాల కరస్పాండెంట్ వంగల ఉమాదేవి మాట్లాడుతూ,తన పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూనే, మానవ హక్కుల కోసం పనిచేయడం తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తూ, మానవ హక్కులు, ఏమిటనేవి అన్ని వర్గాల ప్రజలకు తెలిసేందుకు, నియోజకవర్గ పరిధిలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రజలకు మరింత చేరువ కావాలని కోరారు. ప్రజలు వారి హక్కులు తెలుసుకొని చైతన్యవంతం అయ్యేందుకు కృషి చేయాలని, మానవ హక్కులను తెలుసుకునేందుకు పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలని కోరారు. బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఆ సంస్థ అధ్యక్షులు ప్రొఫెసర్ డి ఆర్ వి ఎల్ రాజుకు, వారు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డ్ గ్రహీత ఆకునూరి రాజ్ కుమార్, (ఎంహెచ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి)సీనియర్ పాత్రికేయులు దండే బోయిన భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు ఆవుల సాయిబాబా,జాడి రాజు, మైనారిటీ నాయకులు ఎస్ కె రాజ్ మహ్మద్, (బాయ్) పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారి జన్మదినం సందర్భంగా వారి ఇష్టదైవం ప్రఖ్యాత గాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు…





**కుత్బుల్లాపూర్:**
అనంతరం చిత్తారమ్మ ఆలయం నుండి షాపూర్ నగర్ లోని నివాసానికి కార్యకర్తలు అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు…ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు…

# రోడ్డు లేకుండానే వెంచర్ నిర్మాణం..? దళితుల భూమి ఆక్రమణ ఆరోపణలు



**హసన్‌పర్తి, జూన్ 17**
హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలో కాకతీయ వింటేజ్ సమీపంలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సుమారు మూడు ఎకరాల భూమిలో వెంచర్ అభివృద్ధి చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అయితే ఆ వెంచర్‌కు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వెంచర్‌కు దారి కల్పించేందుకు సమీపంలోని దళితులకు చెందిన భూమిని ఆక్రమిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ప్రశ్నించిన దళితులపై సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి దాడికి యత్నించినట్లు వారు పేర్కొన్నారు.ఈ ప్రాంతంలో గజం ధర రూ.30 వేల వరకు ఉన్నట్లు సమాచారం. ఇంత భారీ ధరలకు ప్లాట్లు విక్రయిస్తున్నప్పటికీ, వెంచర్‌కు అధికారిక రహదారి లేకుండా ఎలా అభివృద్ధి చేస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.
దళితుల భూమి ఆక్రమణ ఆరోపణలపై, అలాగే రహదారి అనుమతులు, వెంచర్ లేఅవుట్‌కు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# ముంబై IIT లో సీటు సాధించిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్తెను ఘనంగా సత్కరించిన వరంగల్ CP

**- విధుల్లో రాణిస్తూనే పిల్లల అభ్యున్నతకై కృషి చేయాలి**
**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, IPS.**

**జర్నలిస్ట్ వరంగల్:**
నిరంతరం విధినిర్వహణలో భాగంగా తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తునే తమ పిల్లల అభ్యున్నతి కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ప్రతిష్టాత్మకమై ముంబాయి ఐఐటీ కళాశాలలో అడ్మిషన్ సాధించిన ఇన్స్‌స్పెక్టర్ కుమార్తెను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సతీష్ తనయురాలు యడ్లపల్లి సాత్విక జెఈఈ మెయిన్స్ పరీక్షలో 99.65 పర్సంటైల్ సాధించగా, ఇటీవల నిర్వహించిన జె.ఈ.ఈ అడ్వాన్స్ పరీక్షల్లో రాణించి 8808 ర్యాంక్‌తో ముంబాయి ఐఐటీ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీటు సాధించడం జరిగింది. దీనితో సాత్వికను వరంగల్ పోలీస్ కమిషనర్ తన చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి సాత్వికతో ముచ్చటిస్తూ రాబోవు రోజుల్లో మరింత కష్టపడాల్సి వుంటుందని దేశంలోనే అత్యున్నతమైన విద్యా సంస్థలో సీటు సాధించడం గొప్ప విషయమని, ఇదే రీతిలో కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని, ముఖ్యంగా నిరంతరం విధుల్లో వుండే పోలీసుల పిల్లలు గత కొద్ది సంవత్సరాలు చదువుల్లో రాణించడం, ఉన్నత ఉద్యోగాలను సాధించడం సంతోషాన్ని కలిగిస్తోందని సిపి తెలియజేసారు.






# గో టు విలేజ్' కార్యక్రమం

**- విద్య ప్రాధాన్యతపై అవగాహన**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలంలోని గట్టుదుద్దెనపల్లెలో బుధవారం 'గో టు విలేజ్' కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.విద్య పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహిళ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దండు వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి విద్య ఎంతో కీలకమని అన్నారు. అలాగే గ్రామంలో పౌలు ఆధ్వర్యంలో జెండా గద్దె నిర్మాణానికి సహకారం అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తులసి, ప్రసన్న, పదో తరగతి విద్యార్థులు, తొమ్మిదో తరగతి విద్యార్థిని ఇందు, గ్రామ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గురువారం, జూన్ 18, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# అధికారులు మారరు.. అక్రమణాలు ఆగవు..?

- H.NO.2-22-311/A/1, అక్రమ నిర్మాణ వద్ద నుండి టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు వాటా ఎంత.?
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరు పైసల్ పెట్టు బిల్డింగ్ కట్టు..?
- G 2 అనుమతులు తీసుకొని మరో 3 అంతస్తులు కు కొమ్ముకాసన వారికి కమిషన్ ఎంత..?






**కూకట్ పల్లి : జూన్ 17 (పీపుల్స్ న్యూస్)** ఆల్విన్ కాలనీ సర్కిల్ 51 అడ్డగుట్ట లో అధికారుల తీరు మారక పోవడంతో అక్రమ నిర్మాణా దారుల ఆగడాలు ఆగడం లేదు. ఈ విషయంలో స్థానికులు ఎన్నిమార్లు, ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు బుట్టదాఖలు చేస్తున్నారు. ఆల్వాన్ కాలనీ సర్కిల్ పరిధిలో అడ్డగుట్ట ప్రాంతంలో అక్రమ నిర్మాణం దార్ల ఆక్రమ ణలు ఆకాశం కడుతున్నాయి. ఈ విషయంలో స్థానికులు టౌన్ ప్లాన్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి మొర ఆలకించలేద నీ స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్కిల్ 51 పరిధిలో సక్రమ నిర్మాణాలు ఏ పరిధిలోనూ జరగడం లేదు. జరుగుతున్న నిర్మాణాలన్నీ అక్రమమే నని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణా దారులు అధికా రులకు ఆమ్యామ్యాలు జతగా ముట్ట చెబుతూ అక్రమ నిర్మాణా లకు తెరలేపుతున్నారు. ఈ విషయంలో అధికారులు చూసి చూడ నట్లు వ్యవహరించడంతో వారి కట్టడాలు ఆగడం లేదు. అనుమతు లు ఒకలాగా! నిర్మాణాలు మరో లాగా చేస్తూ బల్దియాకు భారీగా గండి కొడుతున్నారు. అక్రమ నిర్మాణం దారులకు అధికారుల అండ దండలు లేకపోతే వారి నిర్మాణాలు కొనసాగే అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేని ప్రాంతాలలో అనుమతి ఇచ్చే విషయం లో అధికారులు కఠిన వైఖరి అవలంబిస్తే నిర్మాణ దారులు ఆక్రమణలకు పాల్పడ్డ అని స్థానికులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి అధికారుల తీరు మార్చుకుని సక్రమ మార్గంలో నిలవాలని, ఇప్పటివరకు జరిగిన అక్రమ నిర్మా ణాలపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఫిరాయింపు గ్రూపులను గుర్తించొద్దు.. ఓం బిర్లాకు ఉద్ధవ్ శివసేన లేఖ



**న్యూఢిల్లీ:** పార్టీ ఎంపీల ఫిరాయింపులను అడ్డుకునేందుకు శివసేన (ఉద్ధవ్ బాలాసాహెబ్ ఠాక్రే) లాంఛనంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు బుధవారంనాడు లేఖ రాసింది. పార్లమెంటులో శివసేన యూబీటీ మాత్రమే అధికారిక గుర్తింపు కలిగిన పార్టీ అని ఆ లేఖలో తెలియజేసింది. పార్టీ అధినేత ఉద్ధవ్ ఠాక్రే ఆదేశాల మేరకు స్పీకర్ ఓం బిర్లాకు అధికారికంగా సమాచారం ఇచ్చినట్టు పార్టీ ఎంపీ, పార్లమెంటరీ నేత అరవింద్ సావంత్ తెలిపారు. శివసేన యూబీటీతో అనుబంధం కలిగిన ఏ చీలక వర్గానికి కానీ, తిరుగుబాటు వర్గం లేదా స్వతంత్ర గ్రూపునకు ఎలాంటి గుర్తింపు, హోదా, సౌకర్యం, ప్రత్యేక హక్కులు, గుర్తింపు ఇవ్వరాదని ఆ లేఖలో స్పీకర్‌ను కోరినట్టు చెప్పారు. ప్రత్యేక హోదా కోరుతూ ఎవరైనా స్పీకర్‌ను ఆశ్రయిస్తే ముందుగా శివసేన (యూబీటీ) వాదన వినకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోరాదని ఆ లేఖలో అరవింద్ సావంత్ కోరారు. పార్టీ ఫిరాయింపు నిబంధలను తెలియజేసే రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ కింద లీగల్ రెమెడీ పొందే హక్కు తమకు ఉంటుందని అన్నారు. ఉద్ధవ్ ఠాక్రే పార్టీకి చెందిన తొమ్మిది మంది ఎంపీల్లో ఏడుగురు పార్టీ ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీకి చేరుకుంటున్న రెబల్స్'ఆపరేషన్ టైగర్' పేరుతో ఫిరాయింపుల పర్వం నడుస్తోందని, ఇందులో భాగంగా ఏడుగురు శివసేన యూబీటీ ఎంపీలు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కుమారుడు, ఎంపీ శ్రీకాంత్ షిండే నివాసంలో బుధవారంనాడు కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఇద్దరు ఎంపీలు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. మరో నలుగురు ఈరోజు ఢిల్లీకి చేరుకుంటారని తెలుస్తోంది. స్పీకర్ ఓం బిర్లాను కలుసుకునే ముందు వీరంతా శ్రీకాంత్ షిండే నివాసంలో సమావేశమయ్యే అవకాశం ఉంది.

## పార్టీ మారాలనుకుంటే రాజీనామా చేయండి



**న్యూఢిల్లీ:** శివసేన (యూబీటీ) చీలిపోనుందంటూ వస్తున్న ఊహాగానాలపై ఆ పార్టీ సీనియర్ నేత సంజయ్ రౌత్ ఘాటుగా స్పందించారు. మరో పార్టీలోకి చేరాలనుకున్న ఏ ఎంపీ అయినా మొదట పార్టీ పదవులకు రాజీనామా చేయాలని అన్నారు. బుధవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో రౌత్ మాట్లాడుతూ, పార్టీ లోక్‌సభ సభ్యుల గెలుపు కోసం నాయకత్వం, పార్టీ కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించారని గుర్తు చేశారు. పార్టీ గుర్తు పైన, ఉద్ధవ్ ఠాక్రే నాయకత్వం కింద పోటీ చేసి ఎన్నికైన ఎంపీలు పార్టీలో ఉండలేమని భావిస్తే పదవుల నుంచి దిగిపోవాలని అన్నారు. శివసేన (యూబీటీ)కి తొమ్మిది మంది ఎంపీలు ఉండగా, అరవింద్ సావంత్, అనిల్ దేశాయ్, రాజాభౌ వాజేలు మాత్రమే మీడియా సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ వైఖరిని సంజయ్ రౌత్ వివరిస్తూ, శివసేన (యూబీటీ) విప్ అమల్లో ఉందని, పార్టీ గుర్తింపు, హక్కులకు సంబంధించిన న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు. తాజా పరిణామాలపై లోక్‌సభ స్పీకర్‌కు తాము లేఖ కూడా రాసినట్టు చెప్పారు. జూన్ 14న పార్టీ ఎంపీల సమావేశం జరిగిందని, కొందరు నేరుగా హాజరైతే మరికొందరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారని చెప్పారు.

## స్టాలిన్‌కు షాక్ ఇచ్చిన టీవీకే నేత.. 48 గంటల్లో క్షమాపణలు చెప్పాలంటూ లీగల్ నోటీసు



**చెన్నై:** తమిళనాడు రాజకీయాల్లో మరోసారి రగడ మొదలైంది. అధికార పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) నేత ఆధవ్ అర్జున్.. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డీఎంకే ఐటీ విభాగానానికి లీగ్ నోటీసు జారీ చేశారు. డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులో తన పేరు తీసుకొస్తూ తప్పుడు ప్రచారం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆధవ్ అర్జున్ నోటీసులు జారీ చేశారు. స్టాలిన్, డీఎంకే ఐటీ విభాగం 48 గంటల్లో తనకు క్షమాపణలు చెప్పాలని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని అర్జున్ పంపిన నోటీసులో పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) తాజాగా జాన్ బ్రిట్టో అనే వ్యక్తి అరెస్టు చేసింది. ఈ కేసులో జాన్ బ్రిట్టో అనే వ్యక్తికి, తనకు సంబంధాలు ఉన్నట్లు డీఎంకే సోషల్ మీడియా వర్గాలు తప్పుడు ప్రచారం చేశాయని ఆధవ్ అర్జున్ అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే తనపై తప్పుడు ఆరోపణలు చేశారని, దాంతో తన పరువుకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. డీఎంకే సోషల్ మీడియా చేసిన తప్పుడు ప్రచారంతో తాను మానసిక వేదనకు కూడా గురయ్యానని నోటీసులో పేర్కొన్నారు. క్షమాపణలతో పాటు తన పరువుకు నష్టం కలిగించినందుకు రూ. కోటి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 48 గంటల్లో నోటీసుకు స్పందించకపోతే స్టాలిన్‌తో పాటు ఆరోపణలు చేసిన వారిపై కోర్టును ఆశ్రయిస్తానని ఆధవ్ అర్జున్ స్పష్టం చేశారు. తమిళనాడు రాజకీయాల్లో ఈ పరిణామం ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే డీఎంకే, ప్రతిపక్షాల మధ్య రాజకీయ పోరు కొనసాగుతుండగా.. తాజాగా ఈ వివాదం కోర్టు వరకు డీఎంకే, ప్రతిపక్షాల మధ్య రాజకీయ పోరు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆధవ్ అర్జున్ నోటీసులపై ఇప్పటి వరకు డీఎంకే లేదా స్టాలిన్ నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు. 2026 తమిళనాడు ఎన్నికల్లో ఆధవ్ అర్జున్ చెన్నైలోని విల్లవాక్కం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీవీకే తరఫున 17 వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.

## చీలిక దిశగా సమాజ్‌వాదీ పార్టీ.. బాంబు పేల్చిన యూపీ మంత్రి



**లక్నో:** పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలో రాజకీయ పునరేకీకరణలు, ఫిరాయి ంపుల పర్యంపై చర్చ జరుగుతున్న తరుణంలో ఉత్తరప్రదేశ్ మంత్రి, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ చీఫ్ ఓం ప్రకాష్ రాజ్‌భర్ బాంబు పేల్చారు. యూపీలోని సమాజ్‌వాదీ పార్టీ త్వరలో చీలిపోనుందని చెప్పారు. 'మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌ను మరిచి పోండి. సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన తెలిపారు. 'సమాజ్‌వాదీ పార్టీ చీలిపోనుంది. రామ్ గోపాల్ యాదవ్ ఒక లేఖను కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు అందజేశారు. గనుల కుంభకో ణం, గోమతి రివర్ ఫ్రంట్ కుంభకోణం వెనుకనున్న సూత్రధారులు ఎవరో యూపీలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. ఉచ్చు బిగుస్తున్న కొద్దీ సమాజ్‌వాదీ పార్టీ ఆందోళనకు గురవుతోంది' అని రాజ్‌భర్ తెలిపారు. ఇక మహారాష్ట్ర, బెంగాల్‌ను మరిచిపోవచ్చని, సమాజ్‌వాదీ పార్టీ మొత్తం బీజేపీలో చేరడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. 2027లో జరుగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార కూటమి, విపక్ష కూటమి తమ వ్యూహాలకు పదును పెడుతున్న తరుణంలో రాజ్‌భర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## హెజ్బొల్లా సంగతి సిరియాకు వదిలేయండి



**న్యూఢిల్లీ:** లెబనాన్‌లో ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. అక్కడ హెజ్బొల్లాను ఎదుర్కోవడంలో సిరియా అంతకన్నా మెరుగ్గా వ్యవహరిస్తుందని ట్రంప్ ఇజ్రాయెల్‌కు చురకలు అంటించారు. అమెరికా లేకపోతే ఇజ్రాయెల్ లేదు. నెతన్యాహు బాధ్యతగా వ్యవహరించాలి' అని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఖతార్ ఎమిర్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ ఇరాన్ మద్దతు గల ఉగ్రవాద గ్రూపు హెజ్బొల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చేపట్టిన సైనిక చర్య ఇరాన్‌తో శాంతి చర్చలకు విఘాతం కలిగించిందని అన్నారు. ఇతరులందరినీ చంపకుండా ఇజ్రాయెల్ ఆ పని చేయలేదు కాబట్టి సిరియానే ఆ పని చేయాలి అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇజ్రాయెల్‌కు సిరియా చిరకాల శత్రువు అన్న విషయం ట్రంప్‌నకు బాగా తెలుసు. అమెరికా, ఇరాన్ ప్రాథమిక శాంతి ఒప్పందానికి అంగీకరించిన ఒకరోజు తర్వాత వచ్చిన ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్‌ను విమర్శించే ఉద్దేశంతోనే చేసినట్లు కనిపిస్తున్నది. ఈ ఒప్పందంలో లెబనాన్‌లో సైనిక కార్యకలాపాలు ముగించడం కూడా ఉన్నట్లు ఇరాన్, పాకిస్థాన్ వాదిస్తుండగా ఇజ్రాయెల్‌కు ఇది తీవ్ర అసంతృప్తిని కలిగిస్తున్నది. బీరుట్‌పై చేసిన దాడి తనకు నచ్చలేదని ఆదివారం ఇజ్రాయెల్‌కు చెప్పానని ట్రంప్ పునరుద్ఘాటించారు. ఇజ్రాయెల్ చాలాకాలంగా హెజ్బొల్లాతో పోరాడుతున్నది.


## 'ప్రతిపక్ష నేతలను ఎన్‌డీఏలోకి లాగేందుకు ప్రయత్నాలు' అమిత్ షాపై కాంగ్రెస్ విమర్శలు



**న్యూఢిల్లీ, జూన్ 17:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై కాంగ్రెస్ విమ ర్శలు గుప్పించింది. రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమికి ప్రతీకారంగా ప్రతిపక్షాలపై దాడిచేయ టంతోపాటు ప్రజాస్వామ్యాన్ని ఆయన ధ్వంసం చేస్తున్నారని ఆరోపించింది. రెండేళ్ల క్రితం బీజేపీ–వ్యతిరేక అజెండాతో ఎన్నికైన వారిని ప్రలోభాలకు గురిచేసి ఎన్‌డీఏ వైపు ఆకర్షిస్తు న్నారని విమర్శించింది. పార్టీ ఫిరాయించేవారికి ఇచ్చే ప్రోత్సాహకాలు దిగ్భ్రాంతికి గురిచేస్తున్నా యని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'మ్యూచువల్ ఫండ్స్ తరహా రాజకీయ వ్యూహం 'ప్రతిపక్ష నేతలను ఆకర్షించేందుకు అనుసరిస్తున్న వ్యూహాన్ని జైరాం రమేశ్ "మ్యూచువల్ ఫండ్స్"తో పోల్చారు. ఎవరిని పార్టీలోకి తీసుకురావాలనుకుంటే వారి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ప్యాకేజీలు సిద్ధం చేస్తున్నారని ఆరోపించారు. ఇది పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం సాగుతున్న చర్య అని విమర్శించారు. అమిత్ షా రాజకీయ వ్యూహాలకు హద్దులు లేవని, అయితే చివరికి ఆయన లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు. మహారాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఊహాగానాలు, ఉద్ధవ్ వర్గం మరోసారి చీలనుందని వార్తలు వస్తోన్న నేపథ్యంలో జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహా రాజకీయాల్లో ఉత్కంఠమహారాష్ట్రకు చెందిన ఎంపీలను కొనుగోలు చేసేందుకు రూ.15 కోట్ల అడ్వాన్స్ చెల్లిస్తున్నారనే సమాచారం తనకు అందిందని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ వ్యవహారం షాకింగ్‌గా, అసహ్యకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో శివసేన (యూబీటీ)కు చెందిన కొందరు లోక్‌సభ సభ్యులు అధికార శివసేనలో చేరే అవకాశాలపై ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అధికార శివసేన నేత ప్రతాప్ సర్నాయక్ కూడా అసంతృప్త నేతలకు స్వాగతం పలుకుతామని సంకేతాలు ఇవ్వడంతో ఈ ప్రచారం మరింత బలపడింది. ఎంపీలకు విప్? ఇదిలా ఉండగా శివసేన (యూబీటీ) వర్గాలనికి చెందిన కొందంు లోక్‌సభ ఎంపీలు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు పార్టీ ఫిరాయింపు ప్రచారం మధ్యే శివసేన (యూబీటీ) వర్గం తమ ఎంపీలకు విప్ జారీచేసింది. దిల్లీలో జరిగే సమావేశానికి హాజరుకావాలని సూచించింది. కొందరు ఎంపీలు ఏక్‌నాథ్ శిందే వర్గంలో చేయనున్నారనే ప్రచారం మధ్య ఉద్ధవ్ వర్గం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సమావేశానికి హాజరుకాని ఎంపీలపై అనర్హత వేటువేసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన 9మంది లోక్‌సభ ఎంపీల్లో ఆరేడు మంది ఎంపీలు పార్టీ మారనున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. 2022లో ఏక్‌నాథ్ శిందే నాయకత్వంలోని 39మంది ఎమ్మెల్యేలు, కొందరు ఎంపీలు తిరుగుబాటు చేశారు. దీంతో ప్రస్తుతం శివసేన (యూబీటీ) ఎంపీలు నిజంగానే శిందే వర్గంలో చేరతారా? లేక ఇది కేవలం రాజకీయంగా ఒత్తిడి సృష్టించే ప్రయత్నమేనా సమావేశాల తర్వాత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఒకవైపు ఎంపీల ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడం, కీలక నేతలు దిల్లీలో మకాం వేయడం, వరుస భేటీలు మహారాష్ట్ర రాజకీయాల్లో ట్విస్ట్‌కు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

# విద్యార్థులకు నీట్ కటకటలు !

నీట్ ఏ ముహూర్తాన ప్రవేశ పెట్టారో కానీ ఎప్పుడూ సవ్యంగా సాగడం లేదు. ఈ నెల 21 తిరిగి నీట్ నిర్వహించబోతున్నారు. ఈ క్రమంలో పరీక్షాపత్రం సిద్ధం చేసిన వారిని రహస్య ప్రాంతంలో విడిది చేయించారు. వారికి ఫోన్, టివి లాంటివి అందుబాటులో లేకుండా రహస్యంగానే ఉంచారు. గతంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎంసెట్ నిర్వహించుకున్నప్పుడు ఎక్కడా లోపాలు లేవు. సాఫీగా ఎంసెట్ జరిగింది. మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సాఫీగా సాగాయి. కానీ ఎప్పుడైతే జాతీయ స్థాయిలో నీట్ ప్రవేశ పెట్టాక గందరగోళం, పేపర్ లీక్‌లు సర్వసాధరణంగా మారింది. తాజాగా మరోమారు పేపర్ లీక్ కావడంతో ఈ నెల 21వ తేదీన తిరిగి పరీక్షను నిర్వహించబోతున్నారు. ఇప్పుడు ప్రధాని కార్యాలయం స్వయంగా పర్యవేక్షించడం చూస్తున్నాం. హెలికాప్టర్లు, విమానాలు, సిఆర్‌పిఎఫ్ బలగాల రక్షణలో పరీక్ష నిర్వహించ బోతున్నారు. నిజానికి పరీక్షకు ప్రిపేర్ అయి గతంలోనే రాసిన అనేకమంది ఇప్పుడు తమ భవిష్యత్ ఎలా ఉంటుందో అన్న గందరగోళంలో పడ్డారు. మానసికంగా వారు ఒత్తడికి గురవుతున్నారు. యూపిపిఎస్సీ పరీక్షను సక్రమంగా నిర్వహిస్తున్నప్పుడు నీట్ పరీక్షను ఎన్‌టిఎ ఎందుకు సరిగా నిర్వహించడం లేదని సుప్రీం కోర్టు గతంలోనే మొట్టి కాయలు వేసింది. నీట్ పరీక్షను పక్కాగా నిర్వహించడంలో విఫలం అయిన ఎన్‌టిఎపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్న తీరు సమస్యగా మారింది. ఇకపోతే 21న పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులు నీట్–యూజీ పరీక్ష అడ్మిట్‌కార్డుల డౌన్‌లోడింగ్ ప్రక్రియలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అడ్మిట్‌కార్డులు నీట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఆ పరీక్షను నిర్వహించే 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్‌టీఏ) ఆదివారం ప్రకటించగానే.. విద్యార్థులు భారీ సంఖ్యలో వెబ్‌సైట్‌ను సందర్శించారు. అయితే, పోర్టల్ తెరుచుకోవటానికి చాలా సమయం పడుతోందని, మధ్యలోనే నిలిచిపోతోందని, టైమ్‌ఔట్ ఎర్రర్స్‌ని చూపిస్తోందని అనేక మంది సోషల్ మీడియాలో పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్షకు మళ్లీ సన్నద్ధం కావటంలో ఇప్పటికే తాము తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటే.. ఈ సమస్యలు ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. అడ్మిట్‌కార్డుల విషయంలో ఈ పరిస్థితి ఉంటే.. ఫీజు రిఫండ్ అంశంలోనూ సమస్యలు తలెత్తాయని తెలిపారు. రిఫండ్ కోసం తమ బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించిన తర్వాత కూడా.. వివరాలు ఇవ్వలేదంటూ వెబ్‌సైట్‌లో కనిపించిందని పలువురు వెల్లడించారు. మరికొందరు, తమకు తెలియకుండా.. రిఫండ్ అవసరం లేదనే ఆప్షన్‌ను సెలక్ట్ చేశామని, రిఫండ్ కోసం ఈ ఆప్షన్‌ను ఎడిట్ చేసుకునే అవకాశం కల్పించాలని ఎన్‌టీఏకు విజ్ఞప్తులు చేశారు. అడ్మిట్‌కార్డుల కోసం ప్రత్యామ్నాయ విధానాలను కూడా అందుబాటులో ఉంచాలని, బ్యాంకుఖాతాల ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయాలని పలువురు ఎన్‌టీఏకు సూచించారు. కాగా, ఈ ఫిర్యాదులపై ఎన్‌టీఏ సోమవారం స్పందిస్తూ.. విద్యార్థులు భారీ సంఖ్యలో సందర్శించటం వల్ల తమ సర్వర్లలో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్దటానికి నిపుణులు పని చేస్తున్నారని పేర్కొంది. ఇప్పటికే 4 లక్షల మంది విద్యార్థులు అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపింది. పేపర్ లీకేజీ, తిరిగి పరీక్ష నిర్వహణ నేపథ్యంలో నీట్ విద్యార్థులకు ఫీజును రిఫండ్ చేస్తామని ఎన్‌టీఏ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే అదునుగా.. ఓ సైబర్ నేరస్థుడు రిఫండ్‌ల మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించుకున్నాడు. బిహార్‌లోని గయ జిల్లాకు చెందిన 19 ఏళ్ల నవీన్ యాదవ్ అనే వ్యక్తి నీట్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 150 మంది విద్యార్థుల అకౌంట్లను హ్యాక్ చేశాడు. రిఫండ్ కోసం ఆయా విద్యార్థులు ఇచ్చిన బ్యాంకు ఖాతాల వివరాల స్థానంలో తన బ్యాంకు ఖాతా వివరాలను నమోదు చేశాడు. తద్వారా ఒక్కో



విద్యార్థికి రూ.1700 చొప్పున వచ్చిన రిఫండ్ మొత్తాన్ని తన ఖాతాకు మళ్లించాడు. దీనిపై ఓ విద్యార్థి తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ సైబర్ క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేయగా..

అసలు విషయం బయటపడింది. నవీన్ యాదవ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు, నీట్ రీఎగ్జామ్ ప్రశ్నపత్రాలను అమ్ముతామంటూ విద్యార్థులు, తల్లిదండ్రులతో బేరసారాలు సాగిస్తున్న రాజస్థాన్‌కు చెందిన సుమేర్‌సింగ్ మీనా, ఆకాశ్‌మీనా అనే ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. టెలిగ్రాం ఛానళ్ల ద్వారా వీరు నీట్ ప్రశ్నపత్రాల గురించి ప్రచారం చేశారని, రూ.1.5 కోట్ల మేర లావాదేవీలు జరిపారని వెల్లడైంది. ఇదిలావుంటే ఈ గందరగోళం నేపథ్యంలో ఒక పరీక్ష నిర్వహణకు ఇంతగా హంగామా ఎందుకని తమిళనాడు బిజెపి మాజీ అధ్యక్షుడు, విశ్రాంత పోలీస్ అధికారి అన్నామలై ప్రశ్నించారు. పోలీసులు, హెలికాప్టర్ల వినియోగం వంటివన్నీ చేయడం, ప్రధాని కార్యాలయం సమీక్షించడం వంటివి వైఫల్యాలను ఎత్తి చూపుతున్నాయని అన్నారు. నీట్ పరీక్ష విషయంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యాలపై సమీక్షించాలి. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుసరిస్తున్న తీరుగా పటిష్టం చేయాలి. లేదా నీట్‌ను ఎత్తివేయడం మంచిది..

---

# ఎల్‌నినో ప్రభావంతో మళ్లీ పెరిగిన ఉష్ణోగ్రతలు

**నైతురు ప్రవేశించినా కురియని చినుకులు**

**మరో వారంపాటు ఇదే పరిస్థితి ఉంటుందన్న ఐఎండి**

**న్యూఢిల్లీ,జూన్17:** ఎల్‌నినో ప్రభావంతో దేశంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. తెలంగాణలో వచ్చే నాలుగు రోజుల పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నైరుతి రుతుపవనాలు దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తున్నప్పటికీ కనీసం మరో వారం రోజులపాటు విస్తృతమైన వర్షపాతం తక్కువగానే ఉండే అవకాశం ఉంది. జూన్ 23 ప్రాంతంలో పరిస్థితులు మెరుగుపడటం ప్రారంభమయ్యే వరకు వర్షాలు అంతంత మాత్రంగానే ఉంటాయని వాతావరణ పరిస్థితులు సూచిస్తున్నాయి. భారత్‌లోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో రుతుపవనాల కదలిక సాంకేతికంగా కొనసాగుతున్న ప్పటికీ వర్షాలను కురిపించే ఆ వ్యవస్థ అసాధారణంగా బలహీనంగా ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. జూన్ 15 నుంచి జూన్ 21 మధ్య రుతు పవనాల కార్యకలాపాలు పెద్దగా చురుకుగా ఉండకపోవచ్చని అంచనా. దీనివల్ల దేశంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ఏర్పడిన వర్షపాత లోటు మరింత కొనసాగే అవకాశం ఉంది. రానున్న వారంలో విస్తృతమైన రుతుపవన వర్షాలకు బదులుగా ప్రధానంగా దక్షిణ భారతదేశంలో స్థానిక ఉరుములతో కూడిన వర్షాల ద్వారానే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దు ప్రాంతాలు, అలాగే తూర్పు కనుమల్లో తరచుగా ఉరుములతో కూడిన వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది.




దీనివల్ల అక్కడక్కడ మోస్తరు నుండి భారీ వర్షాలు, మెరుపులు, బలమైన గాలులు సంభవించే అవకాశం ఉంది. ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 9–10 రాష్ట్రాలపై ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపే అవకాశముందని.. ఆ రాష్ట్రాల్లోని జిల్లా అధికారులు, వ్యవసాయ సంస్థలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆదేశించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల కోసం ముందస్తు అత్యవసర ప్రణాళికలు సిద్ధం చేయటం, పత్తి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచటం, రైతులకు శాస్త్రీయ సలహాలు అందేలా చూడటంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఖరీఫ్ 2026 సన్నాహకాలపై మంగళవారం సమీక్ష సమావేశానికి కేంద్ర మంత్రి చౌహాన్ అధ్యక్షత వహించారు. వర్షపాతం తక్కువగా ఉన్న జిల్లాల్లో ముందస్తు అత్యవసర ప్రణాళికల ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.

# నేటినుంచి శుభముహూర్తాలు

**మోగనున్న పెళ్లి బాజాలు**

**పశ్చిమాసియా యుద్ధంతో పెరిగిన ఖర్చులు**

**విజయవాడ,జూన్17:** తెలుగు లోగిళ్లల్లో పెళ్లి బాజాల సందడి మొదలైంది. గత నెలన్నర రోజులుగా అధిక జ్యేష్ఠ మాసాల వల్ల ఆగిపోయిన శుభకార్యాల హడావుడి ఇప్పుడిప్పుడే ఊపందుకుంటోంది. జూన్ 15 నుంచి నిజ జ్యేష్ఠ మాసం ప్రవేశించడంతో పెళ్లిళ్ల హడావుడి షురూ అయ్యింది. జూన్ 18 నుంచి జులై 9 వరకు మాత్రమే పరిమితంగా శుభ ముహూర్తాలు ఉన్నాయి. ఆ తర్వాత మళ్లీ జులై 15 నుంచి ఆషాఢమాసం, గురుమూఢం మొదలై ఆగస్టు 15 వరకు బ్రేక్ పడనుంది. తిరిగి శ్రావణ మాసం వస్తేనే గానీ మళ్లీ శుభకార్యాలు జరగవు. ఈ కాస్త గ్యాప్‌లోనే పెళ్లిళ్లు కానిచ్చేయాలని అందరూ ఒకేసారి ప్రయత్నిస్తుండటంతో మార్కెట్లో విపరీతమైన పోటీ ఏర్పడింది. సమయం తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని పురోహితులు, ఫంక్షన్ హాళ్ల యజమానులు, డెకరేటర్లు అందరూ డిమాండ్‌ను బట్టి రేట్లు పెంచేస్తున్నారు. అయితే, ఈ సంతోషాల వెనుక పెళ్లి పెద్దలకు ఒక పెద్ద బ్జడెట్ సవాల్ ఎదురవుతోంది. ప్రస్తుతం చేతిలో ఉన్న సమయం చాలా తక్కువగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు అంతర్జాతీయంగా అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం తెలుగు లోగిళ్ల పెళ్లిళ్లపై గట్టిగానే పడుతోంది. యుద్ధ వాతావరణం వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు,



వాహనాల కిరాయిలు భారీగా పెరిగాయి. అలాగే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదలను సాకుగా చూపిస్తూ క్యాటరింగ్ నిర్వాహకులు ప్లేటు ధరలను పెంచేశారు. సమాజంలో హోదా కోసం కనీసం పాతిక రకాల వంటకాలతో విందు వడ్డించడం రివాజుగా మారడంతో, ఇప్పుడు ప్లేటు ధర కనీసం రూ.500 దాటుతోంది. వీటన్నింటికీ మించి మధ్యతరగతి, పేద కుటుంబాలకు పెళ్లిలో అత్యంత కీలకమైన బంగారం కొనుగోలు భారంగా మారింది. సాంప్రదాయం ప్రకారం మంగళసూత్రాలు, గొలుసు, కమ్మలు, గాజులు వంటి కనీస అవసరాల కోసమే 5–6 తులాలు కొనాల్సి వస్తోంది. ఏడాది క్రితంతో పోలిస్తే పసిడి ధరలు విపరీతంగా పెరగడం వల్ల, కేవలం బంగారం కొనుగోలుకే ఇప్పుడు రూ.7–8 లక్షలు అవుతోంది.

---

# గ్యాస్ వినియోగదారులకు మెలిక

**30లోగా కెవైసీ, బయోమెట్రిక్ చేసుకోవాలి**

**న్యూఢిల్లీ,జూన్17:** వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉజ్వల పథకం లబ్దిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా జూన్ 30 లోగా తమ బయోమెట్రిక్ ప్రక్రియను కచ్చితంగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వారి ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. ఏడాదిగా ఈ–కేవైసీ ప్రక్రియ కొనసాగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడంతో ఈ నెల 30లోపు పూర్తి చేయాలని కేంద్రం నిర్దేశించింది. ఒకవేళ జూన్ 30 గడువు దాటిన తర్వాత బయోమెట్రిక్ పూర్తి చేసుకుంటే.. ఆ తేదీ తర్వాత తీసుకునే సిలిండర్లకు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. గడువు ముగిసిన రోజు నుంచి బయోమెట్రిక్ పూర్తయ్యే మధ్య కాలంలో తీసుకునే సిలిండర్లపై సబ్సిడీని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందని కేంద్రం తన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ మే 18న జారీ చేసిన ప్రకటన ప్రకారం.. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి కాలేదనే నెపంతో




వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల సరఫరాను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ నిలిపివేయకూడదు. అయితే, క్షేత్రస్థాయిలో అందుతున్న సమాచారం ప్రకారం.. బయోమెట్రిక్ పూర్తి చేయని వారికి సిలిండర్ల డెలివరీని ఆలస్యం చేయాలని లేదా నిలిపివేయాలని ఆయిల్ కంపెనీల నుంచి గ్యాస్ డీలర్లకు అనధికారిక ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడంతో, ఇటీవల జూన్ 7న సిలిండర్ ధరను రూ.29 మేర పెంచారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో సబ్సిడీ లేని గృహోపయోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.994 పలుకుతోంది. కేంద్రం ఉజ్వల పథకం కింద ప్రతి సిలిండర్‌పై రూ.300 సబ్సిడీ ఇస్తుండగా, మిగిలిన అర్హులైన సాధారణ వినియోగదారుల బ్యాంక్ ఖాతాల్లో స్వల్ప మొత్తంలో సబ్సిడీ జమ అవుతోంది. మరోవైపు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తోంది. రాష్ట్రంలో సుమారు 1.26 లక్షలకు పైగా క్రియాశీలక గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఇండియన్ ఆయిల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ కంపెనీలు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోని వారి వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో కూడా పంచుకోనున్నాయి. గ్యాస్ కనెక్షన్ తీసుకున్నప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కసారి కూడా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయని వారు వెంటనే తమ పరిధిలోని గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి. జూన్ 30 లోగా ఈ పని పూర్తి చేసుకుంటేనే ఎలాంటి అంతరాయం లేకుండా సబ్సిడీ డబ్బులు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయి. గ్యాస్ కనెక్షన్లను ఆధార్‌తో అనుసంధానం చేయడంతో పాటు ముఖ గుర్తింపు, వేలిముద్రలు లేదా ఐరిస్ వంటి మూడు విధానాలతో ఎల్‌పీజీ వినియోగదారుల ఈ–కేవైసీని పూర్తి చేయనున్నారు. ఈ ప్రక్రియ కోసం వినియోగదారులే నేరుగా ఆయిల్ కంపెనీల మొబైల్ యాప్ ద్వారా ఈ–కేవైసీ పూర్తి చేసుకోవచ్చు. గ్యాస్ ఏజెన్సీల డీలర్ల వద్ద ఈ–కేవైసీ పూర్తి చేసేందుకు కూడా అవకాశం కల్పించారు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలు గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నాయి.

గురువారం, జూన్ 18, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వైశాఖంలో అన్నవరం కల్యాణం ఎందుకంత ప్రత్యేకం? ఒక్కసారి దర్శిస్తే సకల శుభాలు, ఐశ్వర్యం ప్రాప్తి!



తెలంగాణలోని మరకత శివలింగం- ఒక్కసారి దర్శిస్తే వ్యాధులు మటుమాయం!
ద్వాదశ జ్యోతిర్లింగాల్లో వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని దర్శిస్తే వ్యాధులు దూరమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి వైద్యనాథ్ జ్యోతిర్లింగాన్ని పోలిన శివలింగం తెలంగాణలోని చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. పూర్తిగా మరకతంతో తయారైన ఈ సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాయని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. ఇంతకూ ఈ పవిత్ర క్షేత్రం ఎక్కడుంది? ఆ విశేషాలేమిటో ఈ కథనంలో చూద్దాం.
మరకత సోమేశ్వర స్వామి ఆలయం ఎక్కడుంది? పరమేశ్వరుడు తన భక్తులను అనుగ్రహించేందుకు ద్వాదశ జ్యోతిర్లింగ రూపాల్లో వెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే విశ్వాసం ఉంది. పర్లి వైద్యనాథుడిని పోలిన బ్రహ్మసూత్రంతో మెరిసే మరకత శివలింగం తెలంగాణలో చందిప్ప గ్రామంలో దర్శనమిస్తుంది. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ మరకత సోమేశ్వర లింగాన్ని సేవిస్తే వ్యాధులు నివృత్తి అవుతాలెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే యని, సకల ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. మహిమాన్వితమైన ఈ ఆలయం విశిష్టత, స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

**చందిప్ప క్షేత్రం చరిత్ర**
సాధారణంగా శివలింగం పార్థివ లింగం, స్ఫటిక లింగం, సైకత లింగం వంటి అనేక రూపాల్లో దర్శనమిస్తుంది. వాటిలో మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది. ఇలాంటి అరుదైన మరకత లింగం కొలువై ఉన్న చందిప్ప క్షేత్రానికి దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. ముచుకుంద నది ఒడ్డున ఉన్న ఈ పవిత్ర స్థలంలో క్రీ.శ. 1076--1126 మధ్య పశ్చిమ చాళుక్య రాజు ఆరో విక్రమాదిత్యుడు ఈ లింగాన్ని ప్రతిష్ఠించినట్లుగా తెలుస్తోంది. క్రీ.శ. 1101 కార్తిక శుద్ధ పంచమి గురువారం ఈ క్షేత్రంలో మరకత శివలింగ ప్రతిష్ఠాపనోత్సవం నిర్వహించినట్లు ఆలయంలో లభ్యమైన శాసనాల ద్వారా తెలుస్తోంది.

**ఆలయ జీర్ణోద్ధరణ**
11వ శతాబ్దం నాటి ఈ ప్రాచీన ఆలయం కాలక్రమంలో శిథిలావస్థకు చేరుకుంది. ఆ పరిస్థితుల్లో సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కొందరు భక్తులు పూనుకుని మరకత సోమలింగేశ్వర స్వామికి నూతన గర్భగుడిని నిర్మించి ఆలయాన్ని పునరుద్ధరించారు.

**ఆలయ విశేషాలు**
చందిప్ప సోమలింగేశ్వర స్వామి క్షేత్రంలో గర్భాలయంలో శివుని మరకత లింగం ముదురు ఆకుపచ్చ రంగులో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తుంది.

ఆరోగ్యాన్ని అందించే మరెలిసినట్లుగా పురాణాలు చెబుతాయి. ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో మహారాష్ట్రలోని పర్లిలో వైద్య నాథేశ్వరుడిగా కొలువుదీరిన శివుడు భక్తులకు ఆయురారోగ్యాలను ప్రసాదిస్తాడనే కత సోమేశ్వరుడు
పర్లి వైద్యనాథ జ్యోతిర్లింగానికి, చందిప్ప మరకత లింగానికి దగ్గర పోలికలు ఉన్నాయని ఆలయ పండితులు చెబుతారు. చందిప్ప శివయ్యను దర్శించి భక్తితో పూజిస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భక్తుల విశ్వాసం.

**అభిషేక ప్రియుడు**
శివుడు అభిషేక ప్రియుడు కాబట్టి ఒక నియమానుసారం ఐదు సోమవారాలు కానీ, ఐదు పౌర్ణములు కానీ, ఐదు మాస శివరాత్రులు కానీ సోమేశ్వర మరకత లింగాన్ని అభిషేకించి, అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ముఖ్యంగా అర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. పౌంఅర్చిస్తే కోరికలు నెరవేరుతాయని అంటారు. ణ్ణమి రోజున లింగాభిషేక జలాలతో స్నానం చేస్తే వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని విశ్వాసం. అలాగే బ్రాహ్మీ ముహూర్తంలో మరకత సోమేశ్వర స్వామికి అభిషేకం చేస్తే పరమశివుని కటాక్షం త్వరగా సిద్ధిస్తుందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**క్షేత్రపాలకుడిగా కాలభైరవుడు**
చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయానికి కాలభైరవుడు క్షేత్ర పాలకుడిగా వ్యవహరిస్తున్నాడు. సోమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కాలభైరవుడు ఆలయాన్ని వెయ్యి కళ్లతో రక్షిస్తాడని నమ్మకం. ఆదివారం కాలభైరవ స్వామిని పూజిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని విశ్వాసం. అలాగే శివుని కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి సర్ప రూపంలో ఆలయ ప్రాంగణంలో సంచరిస్తాడని ప్రతీతి.

**సోమేశ్వర స్వామికి సూర్యాభిషేకం**
2007లో శివరాత్రి సందర్భంగా సోమేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తున్న సమయంలో తొలిసారిగా శివలింగంపై పడిన సూర్యకిరణాలు పరావర్తనం కావడంతో స్వామి లింగం మరకత లింగమని గుర్తించారు. ఆనాటి నుంచి ఈ ఆలయానికి బహుళ ప్రాచుర్యం లభించింది. అప్పటి నుంచి భక్తుల సహకారంతో ఆలయం దినదినాభివృద్ధి చెందసాగింది.

**పూజోత్సవాలు**
చందిప్ప మరకత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజూ త్రికాల పూజలు, అభిషేకాలు, త్రిసంధ్య హారతులు విశేషంగా జరుగుతాయి. ప్రతి సోమవారం విశేష పూజలు జరుగుతాయి. శ్రావణం, కార్తిక మాసాల్లో ప్రత్యేక పూజలు, మహాశివరాత్రి వేడుకలు కూడా ఈ క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు.

దర్శన ఫలం
చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రంలో వెలసిన శివయ్యను దర్శిస్తే అనారోగ్య సమస్యలు దూరమవుతాయని సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**
హైదరాబాద్‌కు సుమారు 48 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుంది. మనం కూడా చందిప్ప మరకత సోమేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శిద్దాం. ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం.

**ఓం నమః శివాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ప్రపంచ నవ్వుల దినోత్సవం" - నవ్వకపోవడంతో ఏం కోల్పోతున్నారో తెలుసా?



"నవ్వడం యోగమో కాదో తెలియదుగానీ.. నవ్వకపోవడం మాత్రం ఖచ్చితంగా రోగమే"! అవును మరి, మనస్ఫూర్తిగా నవ్వితే మెదడులో మన మనసుకు నచ్చిన దోస్తులాంటి బీటా-ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి. బ్రెయిన్?ను ప్రెషర్?లోకి నెట్టే కార్టిసాల్, ఎపినెఫ్రిన్ వంటి ఎనిమీ హార్మోన్స్ తగ్గిపోతాయి. ఫస్ట్ ఇవి రెండూ జరిగితే చాలు, రోజంతా మనస్సు హాయిగా ఉంటుంది. ఇక ఆ తర్వాత అన్నీ లాభాలే అంటే నమ్మాల్సిందే. మరి, ఇంతకీ మీలోని ఆ మనిషి "మర మనిషి"లా ఎందుకు మారిపోతున్నాడట? కేవలం టాస్క్? యాక్సెప్టెడ్?, టాస్క్? కంప్లీటెడ్ అని పలకడానికి మాత్రమే పెదాలను వాడుతూ.. ఎలాంటి ఫీలింగ్స్ లేని రోబో వెర్షన్?లా ఎందుకు బిహేవ్? చేస్తున్నాడట? ఈ పరిస్థితి లాంగ్? టైమ్?లో ఎలాంటి సమస్యలను.. కాదు కాదు, ఎంతటి ముప్పును తెచ్చి పెడుతుందో ఆ మనిషి కాస్తైనా ఐడియా ఉందా?? మనసులోకి బందిపోట్ల తీరుగా చొరబడే నెగెటివ్ థాట్స్?ను.. ఒఆ మనిషికి తెలుసంటనా..? లేదంటనా?? సరే, ఇప్పటిదాకా జరిగిందేదో జరిగిపోయింది. ఇవాళ "ప్రపంచ నవ్వుల దినోత్సవం". ప్రతి ఏటా మే ఫస్ట్ సండేను ఇలా న్నేంత వరకూ టాస్క్ ఉంటుంది. ఇంకా చెప్పాలంటే జీవించి ఉన్నంత వరకూ ఏదో ఒక టాస్క్? రన్? అవుతూనే ఉంటుంది. దానికి నవ్వడాన్ని ఆపడం ఎందుకు? ఇవి రెండూ వేర్వేరు విషయాలు కదా! మీకు తెలుసా? సీరియస్?గా, మానసిక ఒత్తిడితో పనిచేయడం కన్నా, ఆహ్లాదకర వాతావరణంలో పనిచేస్తే ఔట్?పుట్? క్వాలిటీగా వస్తుందని రీసెర్చ్?లు చెబుతున్నాయి. సంతోషంగా పనిచేసే ఉద్యోగులు ఇతరులకన్నా 13% ఎక్కువ రిజల్ట్? తెస్తున్నారని ప్రఖ్యాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన "సైద్ బిజినెస్ స్కూల్" రీసెర్చ్ వెల్లడించింది. సో.. నీ టాస్క్? పర్ఫెక్ట్?గా కంప్లీట్? కావడానికి కూడా నువ్వు నవ్వాలంట గురూ!చైన్ లింక్..ఇక నీ పర్సనల్?, ఫ్యామిలీ, రిలేషన్స్.. వీటన్నింటినీ బలంగా లింక్? చేసే అత్యంత బలమైన గొలుసు ఏదైనా ఉందంటే, చెబితే నమ్మవుగానీ అది నీ నవ్వేనట! ముఖంలో చిరునవ్వుతో కనిపించే వారిని చూస్తే ఎదుటివారికి ఒక రిలాక్సేషన్? ఫీల్? కలుగుతుందట. అప్రయత్నంగా వారి పెదాలపైనా ఒక స్పార్క్? జనరేట్? అవుతుందట. కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధకులు దాదాపు 30 ఏళ్ల పాటు నిర్వహించిన లాంగిట్యూడినల్ అధ్యయనం ప్రకారం.. మనస్ఫూర్తిగా నవ్వుతూ కనిపించే వారు ఇతరులతో పోలిస్తే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని తేల్చింది. నవ్వేవారు అందరికీ నచ్చేస్తారు. అందరికీ లవబుల్? అయిపోతారట. అంతే మరి.. ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు తెప్పలు. రత్నాలు మాత్రమే అక్కడక్కడా! పక్కవాళ్లు కూడా పట్టుకుంటారు.. కాస్త జారనివ్వు బాసూ!

# పార్వతీ దేవి ఆచరించిన 'రంభ తృతీయ వ్రతం'- అరటి చెట్టును ఎందుకు పూజిస్తారో తెలుసా?





: సనాతన హిందూ సంప్రదాయంలో పూజలు, వ్రతాల పేరిట రావి, మర్రి, ఉసిరి, వేప వంటి దేవతా వృక్షాలను, తులసి వంటి మొక్కలను, గంగ, యమునా, గోదావరి వంటి పుణ్య నదులను, గోమాత, నందీశ్వరుని పూజించే సంప్రదాయం అనాదిగా వస్తోంది. పూజల పేరిట ప్రకృతిని పరిరక్షించడం అనే గొప్ప సూత్రం ఇందులో ఇమిడి ఉంది. ఈ క్రమంలో జ్యేష్ఠ శుద్ధ తదియ రోజు ఒక పవిత్రమైన వ్రతం జరుపుకోనున్నాం. ముఖ్యంగా మహిళలు తమ సౌభాగ్యం కోసం, సౌందర్యం ఆచరించే ఈ వ్రతాన్ని రంభ తృతీయ వ్రతం అని అంటారు. ఈ సందర్భంగా ఈ ఏడాది రంభ తృతీయ వ్రతం ఎప్పుడు? ఆ వ్రతాన్ని ఎలా ఆచరించాలో తెలుసుకుందాం.ప్రకృతే దైవంసనాతన సంప్రదాయంలో నదులను నదీమతల్లులుగా, వృక్షాలను దేవతలుగా, పశుపక్ష్యాదులను దేవతా స్వరూపాలుగా భావించి పూజించే సంప్రదాయం ఉంది. ప్రకృతిలోని ప్రతి అణువులోను దైవాన్ని చూడడమనే గొప్ప సంప్రదాయాన్ని పాటించే ఈ విధానంలో ఏటా పూజలు, వ్రతాలు, పుష్కరాలు పేరిట వాటిని పరిరక్షించుకోవడం చూస్తున్నాం. ఈ క్రమంలో జ్యేష్ఠ శుద్ధ తదియ రోజు రంభ తృతీయ వ్రతం పేరిట ఒక పవిత్రమైన మొక్కను పూజిస్తాం. ఇంతకూ ఈ రంభ తృతీయ వ్రతం అంటే ఏమిటి? ఈ వ్రతాన్ని గతంలో ఎవరు ఆచరించారు? వ్రతవిధానం ఏమిటి? అనే వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.రంభ తృతీయ వ్రతం ఎప్పుడు?తెలుగు పంచాంగం ప్రకారం జూన్ 17, బుధవారం జ్యేష్ఠ శుద్ధ తదియ రోజు రంభ తృతీయ వ్రతాన్ని ఆచరించాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు.రంభ తృతీయ వ్రతం అంటే?'రంభ' అనగానే మనకు స్వర్గంలో ఇంద్ర సభలోని రంభ అనే అప్సరస గుర్తుకు వస్తుంది. రంభ తృతీయ వ్రతం అంటే అదేదో రంభ ఆచరించే వ్రతం కాదు. సంస్కృతంలో అరటి చెట్టును రంభ వృక్షం అంటారు. ఈ పవిత్రమైన రోజున అరటి చెట్టును పూజిస్తారు కాబట్టి ఈ వ్రతానికి రంభ వ్రతామని, తదియ అంటే మాసం ఆరంభంలో తృతీయ తిథి అంటే మూడవ రోజున ఆచరించే వ్రతం కాబట్టి ఈ వ్రతానికి రంభ తృతీయ వ్రతం అనే పేరు వచ్చింది. సాక్షాత్తు పార్వతి దేవి ఆచరించిన ఈ వ్రతం విశేషాలు చూద్దాం.శివుని అనుగ్రహం కోసం ఎదురు చూసిన పార్వతి
దక్షయజ్ఞంలో సతీదేవి దేహత్యాగం తరువాత పరమ శివుడు హిమవత్ పర్వతం మీద తపస్సు చేసుకోసాగాడు. అప్పుడు సతీదేవి తిరిగి పార్వతిగా, హిమవంతుని పుత్రికగా జన్మిస్తుంది. పరమేశ్వరునికి సకల ఉపచారాలు చేయమని హిమవంతుడు పార్వతి దేవిని ఆదేశిస్తాడు. పార్వతి దేవి కూడా శివుని ప్రసన్నం చేసుకుని, పరిణయమాడాలని భక్తిశ్రద్ధలతో ఉపచారాలు చేయసాగింది.కరుణించని శివుడుపరమేశ్వరుని ప్రసన్నం చేసుకుని, వివాహం చేసుకునేందుకు పార్వతీదేవి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అవుతూ ఉండటంతో ఏం చేయాలో అర్థంకాక ఆవేదనతో ఉన్న పార్వతీదేవికి భృగు మహర్షి సూచించిన వ్రతమే రంభా వ్రతం. అలాగే ఈ వ్రతానికి సంబంధించిన ఒక పౌరాణిక గాథను కూడా ఇక్కడ స్మరించుకుందాం.పౌరాణిక గాథ బ్రహ్మ దేవుని భార్యలుగా భావించే సావిత్రి, గాయత్రిలలో సావిత్రి బ్రహ్మ దేవుని పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించేదట. దాంతో బీజం లేని వృక్షంగా భూలోకాన పడి ఉండమని ఆమెను బ్రహ్మ శపించాడు. అలా సావిత్రి అరటిచెట్టు రూపంలో ఉంటూ బ్రహ్మ గురించి తపస్సు చేసి ఆయన మనసు గెలుచుకుంది. బ్రహ్మ సంతృప్తి చెంది ఆమెను సత్యలోకానికి తీసుకు వెళుతూ, ఆమె అంశాన్ని మాత్రం అరటి చెట్టులోనే ఉంచాడు. అందుకే అరటి చెట్టుకు కోరిన కోర్కెలు తీర్చే శక్తి లభించిందని శాస్త్రవచనం. గతంలో అగస్త్య మహర్షి భార్య 'లోపాముద్ర' కూడా ఈ రంభ వ్రతాన్ని ఆచరించడం వల్లనే అగస్త్యుడిని భర్తగా పొందిందని భృగుమహర్షి పార్వతీ దేవికి వివరించి ఆమెచే ఈ వ్రతాన్ని ఆచరింపజేసాడు.పార్వతి దేవి ఆచరించిన వ్రతంభృగుమహర్షి సూచన మేరకు పార్వతి దేవి జ్యేష్ఠ శుద్ధ తదియ రోజున తెల్లవారుజామున తలస్నానం చేసి, అరటిచెట్టు ఉన్న ప్రదేశంలో అలికి ముగ్గులు పెట్టి అరటి చెట్టు కింద మండపాన్ని ఏర్పాటు చేసింది. భక్తి శ్రద్ధలతో నెలరోజుల పాటు రంభ వ్రతాన్ని ఆచరించిన పార్వతీ దేవి, నిత్యం అరటి చెట్టుని పూజించి నైవేద్యం సమర్పించేది. మొదటి రోజు మాత్రం జాగరణ చేసి నెలరోజుల పాటు ఈ వ్రతాన్ని శ్రద్ధగా ఆచరించింది. నెలరోజుల వ్రతదీక్ష పూర్తయ్యాక పార్వతీ దేవి పరమశివుని భర్తగా పొందగలిగింది.మనం ఎలా ఆచరించాలి?జ్యేష్ఠ శుద్ధ తదియ రోజు సూర్యోదయంతోనే నిద్రలేచి తలారా స్నానం చేసి అరటి చెట్టు కింద శుభ్రంగా అలికి ముగ్గులు పెట్టాలి. అటు తర్వాత అరటి చెట్టు మొదట్లో అరటినారతో చేసిన వత్తులతో దీపారాధన చేయాలి. పసుపు కుంకుమలతో, పసుపు రంగు పూలతో అరటి చెట్టును పూజించాలి. అరటి చెట్టుకు పాయసం నైవేద్యంగా సమర్పించాలి. పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం ఉండాలి. ఆదిదంపతులైన పార్వతి పరమేశ్వరులను స్మరిస్తూ అర్ధనారీశ్వర స్తోత్రాన్ని పఠించాలి. సాయంత్రం ముత్తైదువులకు అరటి ఆకులో భోజనం పెట్టి, అరటి పండ్లు తాంబూలం ఇవ్వాలి. రాత్రి నక్షత్ర దర్శనం చేసిన తర్వాత భోజనం చేసి ఉపవాసాన్ని విరమించవచ్చు. రంభ వృక్షాన్ని పూజించి సౌందర్య, సౌభాగ్యాలు పొందే వ్రతం కాబట్టి ఈ వ్రతాన్ని రంభ తృతీయ వ్రతమని అంటారు.రంభ తృతీయ వ్రత ఫలం కుటుంబంలో భార్యాభర్తల మధ్య కలతలు ఉన్నవారు, వివాహం కానివారు ఈ వ్రతం ఆచరించడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందుతారని పురాణ వచనం.
రానున్న జ్యేష్ఠ శుద్ధ తదియ రోజు మనం కూడా రంభ తృతీయ వ్రతాన్ని ఆచరించి ఆదిదంపతుల అనుగ్రహాన్ని పొందుదాం.
ఓం నమః శివాయ! శ్రీ మాత్రే నమః!
ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహింద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహింద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్టంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహింద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది. 1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ాఖఎల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది.కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో ఖ10", "వాగన్‌ఆర్", "హ-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61ఎఔష్ట్ర బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి. 2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన అమ్మకాల్లో గతేడాదితో పోలిస్తే (ఎమ్ఖతీ-శీఅ-ఎమ్ఖతీ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిల్ 2025లో 45,199 యూనిట్లుగా ఉన్న అమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడలో మొత్తం జుఎ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి. 3. మహింద్రా డ మహింద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహింద్రా డ మహింద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి.కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ాఖఎ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహింద్రా స్కార్పియో, థార్, శఖఎ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి. 4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టెర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఱ10 నియోస్, ఱ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.
గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ చీజూశా భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది. 5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

# తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఎన్నికలు

**– వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా బోయిని రాములు**



**వికారాబాద్:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా ప్రతినిధులుగా పలువురు నాయకులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామీణాభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం మరియు సర్పంచుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా పనిచేసే ఈ సంఘంలో వికారాబాద్ జిల్లా టీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా సర్పంచులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బోయిని రాములు, కార్యదర్శిగా నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ప్రమీల, ఎస్. యాదవరెడ్డి, దుబ్యా నాయక్, సంయుక్త కార్యదర్శులుగా కర్ణం రాధ, లక్ష్మణ్ గౌడ్, శ్రీకాంత్, కోశాధికారిగా రవీందర్ పవర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా రవినాయక్, మానెమ్మ, కె. అశోక్ ఎంపికయ్యారు.

నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సర్పంచుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు నిధులు, విధులు, అధికారాలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సర్పంచుల సంఘం తరఫున ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. జిల్లా టీమ్ ఎన్నిక పట్ల పలువురు సర్పంచులు, ప్రజాప్ర తినిధులు, సామాజిక సంఘాల నాయకులు అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ నాయకత్వంలో వికారాబాద్ జిల్లా సర్పంచుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు గ్రామీణాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మియాపూర్‌లో ఘనంగా శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవం



**హైదరాబాద్, మియాపూర్:** మియాపూర్‌లో నిర్వహించిన శ్రీ సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. గౌరవనీయులైన రాచమల్ల కృష్ణ పటేల్ మరియు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన ఈ కార్యక్రమానికి హాజర య్యారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, రామచంద్ర, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, తిరుపతి, తాంద్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, వాసు, దినేష్ గౌడ్, గిరి, మహేందర్ తదితరులు పాల్గొ న్నారు. అమ్మవార్ల పూజా మహోత్సవం భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహం మధ్య ఘనంగా కొనసాగింది.


# కుత్బుల్లాపూర్‌లో మంచినీటి సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ :** నియోజకవర్గంలో నెలకొన్న మంచినీటి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎండీ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు హన్మంత్ రెడ్డి తెలిపారు. అనంతరం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, గత 15 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

కుత్బుల్లాపూర్ ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడకుండా చూడటం తమ బాధ్యత అని పేర్కొన్న హన్మంత్ రెడ్డి, రాబోయే ఏడాది కాలంలో నియోజకవర్గంలో ఎలాంటి మంచినీటి సమస్య లేకుండా చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కాలనీకి తగినంత తాగునీటి సరఫరా అందేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు.

# అధిక బరువు ఉన్నవారే కాదు, యువతలోనూ అధికమవుతున్న మధుమేహం సమస్య.. తాజా సర్వేలో వెల్లడి..



దేశంలో మధుమేహం, జీవనశైలి సంబంధిత వ్యాధుల భారం ఆందోళనకరంగా పెరుగుతోందని తాజా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది. ముఖ్యంగా పెద్దల్లో అధిక రక్త చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం దేశ ఆరోగ్య వ్యవస్థకు కొత్త సవాళ్లను తెస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సర్వే గణాంకాల ప్రకారం 15 ఏళ్లు పైబడిన పురుషుల్లో 20.9 శాతం మంది అధిక లేదా అత్యధిక రక్త చక్కెర స్థాయిలతో బాధపడుతున్నారు లేదా మధుమేహ నియంత్రణ మందులు వాడుతున్నారు. గత సర్వేలో ఈ సంఖ్య 15.6 శాతం ఉండగా, తాజా సర్వేలో గణనీయంగా పెరిగింది. మహిళల్లో కూడా ఇదే ధోరణి కనిపించింది. వారి సంఖ్య 13.5 శాతం నుంచి 17.8 శాతానికి చేరింది. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉన్నట్లు సర్వే వెల్లడించింది. పట్టణ పురుషుల్లో 23.9 శాతం మందికి అధిక రక్త చక్కెర స్థాయిలు ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య 19.7 శాతంగా నమోదైంది. మహిళల్లో కూడా పట్టణ ప్రాంతాల్లో 21.9 శాతం మంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఆందోళన కలిగిస్తున్న ఊబకాయం..సర్వేలో మరో ఆందోళనకర అంశం ఊబకాయం పెరుగుదల. ప్రస్తుతం 27.3 శాతం మంది పురుషులు, 30.7 శాతం మంది మహిళలు అధిక బరువు లేదా ఊబకాయంతో ఉన్నట్లు తేలింది. ఊబకాయాన్ని మధుమేహానికి ప్రధాన ప్రమాద కారకంగా గుర్తించిన నేపథ్యంలో ఈ గణాంకాలు ఆరోగ్య నిపుణుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పురుషుల్లో మధుమేహం ఎక్కువగా కనిపించడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే విసెరల్ ఫ్యాట్ (లోపలి కొవ్వు) ఇన్సులిన్ నిరోధకతను పెంచి టైప్-2 మధుమేహం ప్రమాదాన్ని అధికం చేస్తుంది. ఈ కొవ్వు అంతర్గత అవయవాల చుట్టూ పేరుకుపోయి రక్తంలో చక్కెర నియంత్రణ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అలాగే ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం, అనియమిత ఆహారపు అలవాట్లు, తగినంత నిద్ర లేకపోవడం, ధూమపానం, మద్యం సేవించడం, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయడం వంటి జీవనశైలి అంశాలు కూడా పురుషుల్లో మధుమేహ ప్రమాదాన్ని పెంచుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. చాలాసార్లు లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవడంతో వ్యాధిని గుర్తించే సమయానికి రక్త చక్కెర స్థాయిలు ప్రమాదకర స్థాయికి చేరుకుంటాయి. పట్టణ జీవనశైలి కారణం..పట్టణ జీవనశైలి కూడా ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రాసెస్డ్ ఆహారాల వినియోగం పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం, అధిక ఒత్తిడి, ఎక్కువసేపు స్క్రీన్‌ల ముందు గడపడం వంటి అంశాలు మధుమేహంతోపాటు రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం వంటి సమస్యలకు దారితీస్తున్నాయి. మధుమేహం ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకపోవడం మరో సమస్య. అలసట, అధిక దాహం, తరచూ మూత్ర విసర్జన, ఆకస్మిక బరువు మార్పులు, చూపు మసకబారడం, గాయాలు ఆలస్యంగా మానడం వంటి లక్షణాలను చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి "పెన్షన్" పేదలకు "టెన్షన్"గా మారిందని వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శ



**జీడిమెట్ల, కుత్బుల్లాపూర్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా పేదలకు పెన్షన్లు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. కొత్త, పాత దరఖాస్తులు కలిపి దాదాపు 20 లక్షల పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో దివ్యాంగులకు నెలకు రూ.6 వేల పెన్షన్, వృద్ధులు మరియు వితంతువులకు రూ.4 వేల పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా పాత పెన్షన్లనే కొనసాగిస్తోందని ఆరోపించారు. దీంతో పేద ప్రజలు నిరాశకు గురవుతున్నారని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్ల కోసం దాదాపు 20 లక్షల మంది అర్హులు ఎదురుచూస్తుండగా, ఇటీవల బడ్జెట్‌లో కేవలం 2 లక్షల కొత్త పెన్షన్లకే అనుమతి ఇవ్వడం మిగిలిన 18 లక్షల మంది పేదలను నిర్లక్ష్యం చేయడమేనని ఆయన విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెన్షన్లు ఇంటి వద్దకే అందేవని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో పేదలకు పెన్షన్ కంటే టెన్షన్ ఎక్కువగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

జీడిమెట్ల 132 డివిజన్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అర్హులందరికీ తక్షణమే పెన్షన్లు మంజూరు చేయాలని, ఎన్నికల హామీ మేరకు పెన్షన్ మొత్తాలను పెంచి వెంటనే అమలు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నట్లు వీరారెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. పేదల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# రిఫ్లెక్సాలజీ నిజంగానే వ్యాధులను తగ్గిస్తుందా.. దీని వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?



ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసట వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో చాలామంది విశ్రాంతి కోసం వివిధ మార్గాలను అనుసరిస్తున్నారు. వాటిలో పాదాల మసాజ్, రిఫ్లెక్సాలజీ వంటి పద్ధతులు కూడా ప్రముఖంగా మారాయి. పాదాలపై నిర్దిష్ట ప్రాంతాలకు ఒత్తిడి ఇవ్వడం ద్వారా శరీరం ప్రశాంతతను పొందుతుందని నమ్మే ఈ పద్ధతి నిజంగా ఒత్తిడిని తగ్గించడంలో కొంతవరకు సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. రోజంతా అలసిపోయిన తర్వాత చాలామంది సహజంగానే పాదాలను మసాజ్ చేసుకుంటారు. దీంతో మానసికంగా, శారీరకంగా ఉపశమనం లభించినట్లు అనుభూతి చెందుతారు. దీనికి కారణం పాదాల్లో వేల సంఖ్యలో నరాల చివరలు ఉండటమే. ఈ ప్రాంతాలను మసాజ్ చేయడం లేదా ఒత్తిడికి గురి చేయడం వల్ల మెదడుకు సంకేతాలు చేరి విశ్రాంతి ప్రతిస్పందనలను ప్రేరేపిస్తాయి.

మానసిక సమస్యల నుంచి రిలీఫ్..రిఫ్లెక్సాలజీ సిద్ధాంతం ప్రకారం పాదాల్లోని కొన్ని ప్రత్యేక ప్రాంతాలు శరీరంలోని వివిధ అవయవాలు, వ్యవస్థలతో అనుసంధానమై ఉంటాయి. అందువల్ల ఆ ప్రాంతాలపై ఒత్తిడి కలిగించడం ద్వారా శరీర సమతుల్యత మెరుగుపడుతుందని ఈ పద్ధతిని అనుసరించే వారు భావిస్తారు. అయితే శాస్త్రీయంగా చూస్తే ఈ ప్రయోజనాలు అంతర్గత అవయవాలపై ప్రత్యక్ష ప్రభావం వల్ల కాకుండా నరాల ప్రేరణ కారణంగా కలుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2024లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం రిఫ్లెక్సాలజీ చేయించుకున్నవారిలో ఉద్యోగ సంబంధిత ఒత్తిడి, తాత్కాలిక ఆందోళన స్థాయిలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. అయితే ఈ ప్రభావం శాశ్వతంగా ఉండదని, చికిత్స నిలిపివేసిన తర్వాత ఒత్తిడి స్థాయిలు మళ్లీ మునుపటి స్థితికి చేరినట్లు పరిశోధకులు తెలిపారు. పాదాలపై ఒత్తిడి ప్రయోగించినప్పుడు శరీరంలోని పారాసింపథటిక్ నర్వస్ సిస్టమ్ చురుకుగా మారుతుంది. దీనిని సాధారణంగా రెస్ట్ అండ్ డైజెస్ట్ వ్యవస్థగా పిలుస్తారు. ఇది గుండె వేగాన్ని తగ్గించడం, కండరాల ఒత్తిడిని సడలించడం, ప్రశాంతతను కలిగించడం వంటి పనులు చేస్తుంది. దీంతో శరీరానికి మరింత రిలాక్స్‌గా అనిపిస్తుంది. ప్రత్యామ్నాయ చికిత్స కాదు..పాదాల మసాజ్ వల్ల ఎండార్ఫిన్స్ వంటి ఆనందాన్ని కలిగించే రసాయనాల విడుదల పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒత్తిడి భావనను తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రిఫ్లెక్సాలజీ సమయంలో వ్యక్తి తన దృష్టిని ఒకే అంశంపై కేంద్రీకరించడం వల్ల ధ్యానానికి సమానమైన ప్రభావం కూడా కలుగుతుంది.

కొన్ని పరిశోధనలు రిఫ్లెక్సాలజీ వల్ల ఒత్తిడి తగ్గడం, నిద్ర నాణ్యత మెరుగుపడటం, విశ్రాంతి భావన పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని సూచిస్తున్నాయి. అయితే దీనిని ఆందోళన రుగ్మతలు, డిప్రెషన్ లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలకు ప్రత్యామ్నాయ చికిత్సగా పరిగణించరాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి ఉపశమనంతోపాటు పాదాల మసాజ్ వల్ల రక్త ప్రసరణ కొంత మెరుగుపడటం, కండరాల బిగుతు తగ్గడం, పాదాల నొప్పులు తాత్కాలికంగా తగ్గడం, నిద్ర మెరుగుపడటం వంటి ప్రయోజనాలు కూడా కనిపిస్తాయి. ఎక్కువసేపు నిలబడే, నడిచే లేదా కూర్చొని పనిచేసే వారికి ఇది కొంత శారీరక సౌకర్యాన్ని అందిస్తుంది. జాగ్రత్తలు అవసరం.. అయితే రిఫ్లెక్సాలజీ అన్ని వ్యాధులను నయం చేస్తుందని, శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తుందని లేదా అంతర్గత అవయవాల వ్యాధులను నేరుగా చికిత్స చేస్తుందని చెప్పడానికి తగిన శాస్త్రీయ ఆధారాలు లేవు. అందువల్ల దీనిని వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయంగా కాకుండా సహాయక ఆరోగ్య పద్ధతిగా మాత్రమే చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పాదాలకు గాయాలు, ఇన్ఫెక్షన్లు, తీవ్రమైన రక్త ప్రసరణ సమస్యలు, డీప్ వెయిన్ థ్రాంబోసిస్ వంటి సమస్యలు ఉన్నవారు రిఫ్లెక్సాలజీ చేయించుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. అలాగే అధిక ప్రమాదం ఉన్న గర్భధారణ సమయంలో కూడా నిపుణుల సూచనతోనే ఈ పద్ధతిని అనుసరించడం మంచిది. పాదా లపై నిర్దిష్ట ప్రాంతాలకు ఒత్తిడి కలిగించడం వల్ల వ్యాధులు నయమవుతాయని చెప్పలేకపోయినా, ఒత్తిడి తగ్గించడం, విశ్రాంతి కల్పించడం, అవకాశం ఉంది.

# మరోసారి లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. 340 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్



భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా లాభాలబాటలో నడుస్తున్నాయి. వరుసగా నాలుగో సెషన్‌లోనూ ఇన్వెస్టర్లు లాభపడ్డారు. బుధవారం బీఎస్ఈ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ నిఫ్టీ రెండూ లాభాల్లోనూ ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 347.14 పాయింట్లు పెరిగి 77,155.62 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 96.55 పాయింట్లు పెరిగి 24,085.70 వద్ద ముగిశాయి. నిఫ్టీ మైక్రోక్యాప్ 250 షేర్లు 1.09 శాతం, నిఫ్టీ ఆటో షేర్లు 0.62 శాతం నష్టపోయాయి. అయితే, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 2.11 శాతం లాభపడింది. ఉదయం నుంచి ట్రేడింగ్ లాభాలబాటలోనే నడిచింది. బీఎస్ఈ30 సూచీలో భారత్ ఎలక్ట్రానిక్స్, ట్రెంట్, టాటాస్టీల్, ఎటర్నల్, టైటాన్, ఇన్ఫోసిస్ లాభాలు పొందగా, బజాజ్ ఫైనాన్స్, ఐటీసీ, ఏసియన్ పెయింట్స్, అల్ట్రా సిమెంట్, మారుతి షేర్లు నష్టపోయాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఒక దశలో 18 శాతం లాభపడగా, చివరకు 16 శాతం లాభంతో ముగిసింది. అలాగే, టాటా మోటార్స్ ప్యాసింజర్ షేర్లు భారీగా నష్టపోయాయి. ఒక దశలో 10 శాతం నష్టపోగా, చివరకు 8.10 నష్టంతో ముగిసింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నాయి. ఈ రోజు బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అలాగే, ఔన్స్ బంగారం ధర అంతర్జాతీయ మార్కెట్లో 4329 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

భారత రూపాయి 1.2 శాతం బలపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.52గా ఉంది. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం, హోర్ముజ్ జలసంధి పూర్తిగా తెరుచుకోనుండటం, చమురు ధరలు తగ్గడం మార్కెట్‌లో సానుకూల ఫలితాలకు కారణమైంది. అలాగే, వడ్డీ రేట్లపై అమెరికాకు చెందిన ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఈరోజు తీసుకోనున్న నిర్ణయంపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా గమనిస్తున్నారు

# మత కోసం గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదానం

## (18 జూన్ "గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినం" సందర్భంగా)

సిక్కు సమాజం కోసం తన ప్రాణాలను సహితం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తిగా గురు అర్జన్ దేవ్ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. ప్రతి ఏట 16 జూన్ రోజున గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన దినాన్ని భక్తి పూర్వకంగా నిర్వహించుకోవడం, ఆయన్ని స్మరించుకోవడం అనాదిగా ఆచారంగా మారింది. ఈ రోజున సిక్కుల తమ మత గ్రంధాన్ని తొలి పేజీ నుంచి తుది పేజీ వరకు పూర్తిగా చదవడం, తీపి పదార్థాలను పంచడం, ఊరేగింపులు నిర్వహించడం జరుగుతుంది. ఈ రేజును కేవలం విచారకర పశ్చాత్తాప దినంగానే కాకుండా అతను చూపిన బాటలో నేటి తరం నడవాలనే సందేశం కూడా దాగి ఉందని గమనించాలి.

**గురు అర్జన్ దేవ్ సాహిబ్ బలిదాన చరిత్ర:**

మాత భాని గర్భాన 15 ఏప్రిల్ 1563న జన్మించిన గురు అర్జన్ దేవ్ సిక్కుల మతానికి మార్గదర్శకత్వం వహించిన 10 మంది సిక్కు గురువుల్లో ఒకడిగా, తన 18వ ఏటనే ఐదవ సిక్కు గురువుగా గుర్తింపు పొందారు. స్వర్ణ దేవాలయానికి పునాది వేసి, నిర్మాణం చేపట్టిన గురు అర్జన్ దేవ్ తర్వాత హర్మిందర్ సాహిబ్‌లో ప్రతిష్టించిన "ఆది గ్రంథం"లో ఆధ్యాత్మిక కవిత్వం, సంగీత రాగాలను సంకలనం చేశారు. తమ ఆదాయంలో 10 శాతం దానం చేయాలంటూ హితబోధ చేశారు. 1605లో నాటి మొగుల్ చక్రవర్తి జహంగీర్ ఈ దేశాన్ని ఇస్లామిక్ సామ్రాజ్యంగా మార్చాలని చేసిన ప్రయత్నాలను వ్యతిరేకించి మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. ప్రజలో పలుకుబడి, నమ్మకం కలిగిన గురు అర్జన్ దేవ్ చర్యలను అడ్డుకోవడానికి జహంగీర్ 1606లో గురు అర్జన్ దేవ్‌ను బంధించి లాహోర్ జైలులో వేశారు. గురు అర్జన్ దేవ్ పైన జరిగిన హింస ఊహకందనిది. మండుతున్న వేడి ప్లేట్లపై కూర్చోబెట్టడం, శరీరంపై కాలుతున్న ఇసుక పోయడం లాంటి భయానక చర్యలను ఐదు రోజుల పాటు కొనసాగించారు. గురు అర్జన్ దేవ్‌ను రావి నది వద్దకు తీసుకువెళ్లిన తర్వాత తిరిగి ఆయన వెనక్కి రాలేదు, ఎవరికీ కన్పించలేదు. 16 జూన్ 1606న గురు అర్జన్ దేవ్ "రావి నది" సమీపాన చిత్ర హింసలకు గురై అమరత్వం పొందాడని, ఆ రోజున సిక్కుల గుమిగూడి ఊరేగింపులు, ఆరాధన వేడుకలు, శాంతియుత సమావేశాలు నిర్వహిస్తూ ఆయన చూపిన మార్గంలో నడవడం, ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకోవడం తరతరాలుగా కొనసాగుతూ వస్తున్నది. మతం పట్ల గురు అర్జన్ దేవ్ సాహిబ్ చూపిన విశ్వాసం, మతం కోసం ప్రాణ త్యాగానికి కూడా వెనకాడకపోవడం, చిత్ర హింసలు పెట్టినా మతం మారడానికి అంగీకరించక పోవడం లాంటి లక్షణాలు నేటి సిక్కు మత పౌర సమాజానికి దారి దీపాలుగా మారాలి, ఆయన త్యాగాల పునాదులపై శాంతియుత సమాజ నిర్మాణం జరగాలని ఆశిద్దాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# ఉల్లాస, ఉపశమన ఆనంద వేదికలు - పిక్నిక్‌లు

## (18 జూన్ "అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం" సందర్భంగా)

'పిక్నిక్' అనే పదానికి మూలం 'పిక్-నిక్' అనబడే ఫ్రెంచ్ పదం నుంచి వచ్చిందని, దీని అర్థం ఒక్కొక్కరు ఒక్కో వంటను తీసుకొని వచ్చి అందరూ కలిసి ఆనందంగా రుచి చూసే సంబరం అని తెలుసుకోవాలి. కాలక్రమంలో పిక్నిక్ అనే ఆచారం ఆనందానికి, యాంత్రిక జీవనం నుంచి ఉపశమనానికి, సన్నిహితులతో కలిసి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ బయటి ప్రదేశాల్లో భోజనాలు చేయడానికి వేదికగా బహుళ ప్రచారం పొందింది. దీనినే మనం వనభోజనాల పేరుతో ఊరు వాడ ఏడాదికోసారి తప్పకుండా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. వేగవంతమైన నిత్య జీవన విధానం నుంచి కొన్ని గంటలు ఆహ్లాదకర బహిరంగ ప్రదేశాలకు వచ్చి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అందరూ ఏదోఒక అందాల ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి అందరూ కలిసి ఆడుతూ, పాడుతూ, సరదాగా గడుపుతూ, భోజనాలు చేస్తూ రోజంతా సంతోషాల విందులను అనుభవిస్తూ ఘనంగా జరుపుకునే పండుగ లాంటిదని పిక్నిక్.

**అంతర్జాతీయ పిక్నిక్ దినోత్సవం:**

పిక్నిక్ అనే వేడుకలో చిన్న లేదా పెద్ద సమూహం పాల్గొన వచ్చు. ఆత్మీయులతో కలిసి సరదాగా గడపుతూ కలిసి భోజనాలు చేస్తూ, మానసిక ఉల్లాసం, శారీరక విశ్రాంతి పొందడం, వినోదాల విందు ఆరగించడం, ప్రకృతి అందాలను అనుభవిస్తూ, మానవ సంబంధాలు బలపడడం, ప్రకృతికి కృతజ్ఞతలు తెలపడం, సంస్కృతుల వినిమయం జరగడం, కుటుంబ అంతా ఒక రోజు స్వేచ్ఛగా గడపడం లాంటి ప్రయోజనాలను పిక్నిక్‌లు కలిగిన ఉన్నాయి. బహుళ ప్రయోజనాలు కలిగిన పిక్నిక్ ఆచారాలను ప్రోత్సహించడానికి ప్రతి ఏట 18 జూన్‌న "అంతర్జాత పిక్నిక్ దినోత్సవం (ఇంటర్నేషనల్ పిక్నిక్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. కనీసం ఏడాదికి ఒకసారి కుటుంబాలు, ఆత్మీయులతో కలిసి పిక్నిక్ వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలి, ఆత్మీయుల మనసుకు మరింత దగ్గరకు చేరాలి. మంచి రుచికరమైన ఆహారాన్ని ఆస్వాదిస్తూ, సహజ ప్రకృతి అందాలను వీక్షిస్తూ, తిరిగి మానసికంగా / శారీరకంగా రీచార్జ్ అవుతూ జీవితాలను సుసంపన్నం చేసుకుందాం, అన్ని ఆచారాలను పాటిస్తూ ఆనందతాండవం ఆడుదాం, అద్భుత జ్ఞాపకాలను మనో ఆల్బమ్‌లో శాశ్వతంగా దాచుకుందాం. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# విదేశీ పర్యటనల్లో శతకం కొట్టిన నరేంద్ర మోదీ

2014 జూన్ నుంచి 2026 జూన్ మధ్య భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ 100 విదేశీ పర్యటనలను పూర్తి చేసుకొని మరో సరికొత్త రికార్డు సృష్టించారు. ఇప్పటికే ఏకబిగిన జూన్ 2014 నుంచి ఇప్పటి వరకు 12 ఏండ్ల పాటు అత్యధిక కాలం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన భారత ప్రధానిగా నెహ్రూ పేరున ఉన్న రికార్డును అధిగమించి తాను మరో వినూత్న రికార్డు స్థాపించిన విషయం మనకు విధితమే. మోదీ ఇప్పుడు మరో రికార్డు కూడా స్థాపించడం భారతీయులకు గర్వకారణంగా నిలుస్తున్నది. జూన్ 2026లో నిర్వహించిన యూరోప్ పర్యటనలో భాగంగా ఫ్రాన్స్, స్లోవేకియా దేశాల్లో పర్యటించిన మోదీ ఈ మైలురాయిని అందుకున్నారు. మోదీ విదేశీ పర్యటనలతో కాలయాపన చేస్తున్నారని విపక్షాలు విమర్శలు కుమ్మరించినా, ఒక దేశ ప్రధానిగా విదేశాల్లో పర్యటించడంతో కీలక ఒప్పందాలతో పాటు ఆయా దేశాల మధ్య బంధాలు బలపడతాయని, విదేశాల్లో భారత ప్రతిష్ట ఇనుమడిస్తుందని మనందరికీ తెలుసు.

**100 విదేశీ పర్యటనలు, 78 దేశాల పర్యటనలు :**

నరేంద్రుడు దేశ ప్రధానమంత్రిగా జూన్ 2014లో బాధ్యతలు చేపట్టి నిరాటకంగా 12 ఏండ్ల పాటు ప్రధానమంత్రిగా సేవలు అందిస్తూనే 100 విదేశీ పర్యటనలు పూర్తి చేసారు. 2014, 15-16 జూన్ తేదీల్లో దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ భూటాన్‌లో పర్యటించి విదేశీ పర్యటనలకు శ్రీకారం చుట్టిన మోదీ 100వ పర్యటనగా స్లోవేకియా వెళ్లారు. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా మొత్తం 78 దేశాలను సందర్శించారు. మొదటి దఫా ప్రధానిగా 2014-2019 మధ్య కాలంలో 49 విదేశీ పర్యటనలు, 2019-2024 మధ్య 27 విదేశీ పర్యటనలు చేసిన మోదీ 2024 నుంచి జూన్ 2026 వరకు ఇప్పటికే 24 విదేశీ పర్యటనలు పూర్తి చేశారు. ఈ వంద పర్యటనల్లో కొన్ని దేశాలను రెండు, మూడు సార్లు పర్యటించారని గమనించాలి. ఈ వంద పర్యటనల ద్వారా భారత్ అంతర్జాతీయంగా వ్యూహాత్మక బంధాలను బలోపేతం చేయడంతో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, దేశ ప్రతిష్టను పెంచడంలో ఈ పర్యటనలు కీలక పాత్రను పోషిస్తున్నాయి. ఈ విదేశీ పర్యటనల్లో భారత్‌లో బహుళజాతి కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆకర్షితులు అవుతున్నారు. ఇటీవల యూఏఈ, నెదర్లాండ్స్, స్పెయిన్, నార్వే, ఇటలీ వ్యూహాత్మక పర్యటనల్లో సుమారు రూ 3.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు వ్యాపార ఒప్పందాలను చేసుకున్నారు. మోదీ చేసిన ఈ పర్యటనల వల్ల దేశానికి 70 బిలియన్ డాలర్లకు పైగా కొత్త వాణిజ్య అవకాశాలకు తలుపులు తెరుచుకున్నాయి. యుద్ధ సంక్షోభాల నడుమ ప్రపంచమే వణుకుతున్న వేళ మన దేశం గల్ఫ్ దేశాలతో సత్సంబంధాల వల్ల చమురు, గ్యాస్ దిగుబడుల సరఫరా మెరుగుపడ్డాయి.

**జీ7 సమ్మిట్‌లో వరుసగా 7వ సారి పాల్గొన్న అతిథి దేశాధినేతగా మోదీ :**

నరేంద్ర మోదీ చేసిన 100 పర్యాటనల్లో ఆయా దేశాల భారతీయులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారి కృషిని మెచ్చుకుంటూ భారతదేశాభివృద్ధిలో కూడా భాగం కావాలని వారి దృష్టిని ఆకర్షించగలిగారు. ఈ వంద విదేశీ పర్యటనల వెనుక ఎన్నో దౌత్యపరమైన విజయాలు, వ్యూహాత్మక ఒప్పందాలు, దేశ గౌరవాన్ని పెంచడం లాంటివి సాధించిన మోదీ పాలనా పద్ధతి అభినందనీయం, అనుసరణీయం. మోదీ ప్రధానమంత్రిగా జీ7 సభ్య దేశాలా కారపోయినా, ఒక అతిథి దేశంగా ఏడు సార్లు వరుసగా జీ7 సమ్మిట్‌లలో పాల్గొన మరో ఘనత సృష్టించారు. ఈ విదేశీ పర్యటనల్లో ఆయా దేశాల నుంచి నేటి వరకు 33 అత్యున్నత పౌర పురస్కారాలను పొందిన మోదీ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. 2014 అక్టోబర్ మాసంలో ప్రారంభమైన నరేంద్ర మోదీ రేడియో కార్యక్రమం "మన్ కీ బాత్" నేటికి 134వ ఎపిసోడ్ 2026 మే చివరి ఆదివారం రోజు నిర్వహించబడింది మోదీ ప్రత్యేక ఆకర్షణగా పేరు తెచ్చుకుంది. ఈ కార్యక్రమం ప్రతి నెల చివరి ఆదివారం రోజు నిర్వహించబడుతున్నది. మోదీ విలక్షణ వ్యక్తిత్వం, పరిపాలనాదక్షత, నాయకత్వ లక్షణాలు, విదేశీ సంబంధాలు, వాణిజ్య ఒప్పందాల కర్త కర్మ క్రియగా నిలిచారు. ఈ పర్యటనల్లో ఉగ్రవాదంపై పోరు, వాతావరణ ప్రతికూల మార్పులు, ఆర్థిక సహకారాలు, ట్రేడ్ అగ్రిమెంట్లు లాంటి అనేక రంగాల్లో భారత్‌ను ముందంజలో ఉంచారు. దూకుడుగా, చురుకుగా, అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా అనేక దేశాలను భారత్‌కు చేరువ చేసిన మోదీ చేసిన 100 విదేశీ పర్యటనలు ఆయన దార్శనికత, అవిశ్రాంత కృషికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. డాక్టర్ : బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037.

# గ్రహా ఉపగ్రహాలు

గులాబీని చూసి గడ్డి పువ్వు ఏడ్వదు
కమలాన్ని కని చిట్టి మల్లెలు చింతించవు
జాజి పూల సుగంధానికి లిల్లీలు బెదరవు
మందారాల రంగులు చూసి మల్లె ఏడ్వదు
అందం, ఐశ్వర్యమంటూ ఈర్ష్య అసూయలతో..
మంటల్లో కాలి బూడిదౌతున్నారు నరులు !

సంపన్న దుర్మార్గుల్లో డబ్బు కనిపిస్తుంది
సుగుణాల పేదోడిలో పేదరికం కనిపిస్తుంది
సంపద రాసులతో దుష్కర్మల్ని కప్పేయవచ్చు
బీదోడీ మంచితనాన్ని చులకన చేయవచ్చు
మనుషులంతా మతలబులకు బానిసలు
ధన గ్రహం చుట్టూ తిరిగే ఉపగ్రహాలు !

భగ్న ప్రేమికులకు మిగిలింది ఏమిటీ..
కన్నీటి సముద్రంలో మునిగి అలిసి..
ప్రేమ విఫలమై తనువు చాలిస్తాడు..
చివరికి మనసులో ఆ సుందర రూపం..
చరవాణిలో తన మొబైల్ నెంబర్..
మిగిలిపోయి క్షణక్షణం వేధిస్తాయి !

అప్పుడప్పుడు వచ్చే వర్షాల వలె..
సుదీర్ఘ కష్ట కాలంలో క్షణ సుఖ వర్షాలు
ఎప్పుడు చూసినా బాధల వడగాలులు
కానరావు క్షణమైనా సంతోష చెట్ల నీడలు
కష్టాలను ఇష్టపడితేనే తొలగును బాధలు
ఆనందాలు అప్పుడప్పుడు వచ్చే చుట్టాలు !

మధుపాళీ
9949700037

# రాజుగారి కోతి



అనగనగా ఒక రాజుగారు ఉండేవారు. ఆ రాజుగారికి ఒక పెంపుడు కోతి ఉండేది. కోతి చాలా మూర్ఖుడు కాని రాజుగారికి కోతి అంటే చాలా ఇష్టం. ఆ కోతికి రాజుగారి గదులలోకి కూడా వచ్చే పోయే స్వేచ్చ ఉండేది. ఒక రోజు రాజుగారు నిద్రపోతుంటే కోతి కాపలా కాస్తోంది. ఇంతలో రాజుగారి భుజం మీద ఒక ఈగ వాలింది. కోతి ఈగని తోలడానికి ప్రయత్నం చేసింది. కాని ఎన్ని సార్లు తోలితే అన్ని సార్లు ఆ ఈగ కొంచం సేపు ఎగిరిపోయి మళ్ళీ వచ్చి రాజుగారు మీద వాలుతోంది.

# స్ట్రెంగ్త్ ట్రైనింగ్, ఏరోబిక్ వ్యాయామాలతో

## తగ్గుతున్న మరణ ప్రమాదం.. అధ్యయనంలో వెల్లడి..



బలమైన కండరాలు కేవలం శారీరక సామర్థ్యానికే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యానికి కూడా కీలకమని తాజా పరిశోధనలు సూచిస్తున్నాయి. క్రమం తప్పకుండా చేసే స్ట్రెంగ్త్ ట్రైనింగ్ (బలం పెంచే వ్యాయామాలు) గుండె జబ్బులు, నాడీ సంబంధిత వ్యాధులు వంటి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ముఖ్యంగా వారానికి సరైన మోతాదులో చేసే ఈ వ్యాయామాలు జీవితకాలాన్ని పెంచే అవకాశమున్నట్లు అధ్యయనం వెల్లడించింది. దాదాపు 30 సంవత్సరాల పాటు సాగిన ఓ దీర్ఘకాలిక అధ్యయనం ప్రకారం, వారానికి 90 నుంచి 120 నిమిషాల పాటు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేసే వారిలో ఏ కారణంతోనైనా మరణించే ప్రమాదం 13 శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. అలాగే గుండె సంబంధిత వ్యాధుల వల్ల మరణించే ప్రమాదం 19 శాతం, నాడీ సంబంధిత వ్యాధుల వల్ల మరణించే ప్రమాదం 27 శాతం వరకు తగ్గినట్లు తేలింది.

**రెండూ అవసరమే..**

ఈ పరిశోధన ఫలితాలు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధకులు ఆరోగ్య నిపుణులపై నిర్వహించిన దీర్ఘకాలిక అధ్యయనాలతోపాటు మూడు వేర్వేరు పరిశోధన సమూహాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. మొత్తం 1,47,374 మంది పాల్గొన్న ఈ అధ్యయనంలో 30 ఏళ్ల పరిశీలన కాలంలో 35,798 మంది మరణించినట్లు నమోదైంది. పాల్గొన్న వారిలో సుమారు మూడు వంతుల మంది వారానికి కనీసం 150 నిమిషాల మితమైన తీవ్రత కలిగిన ఏరోబిక్ వ్యాయామాలను కూడా చేస్తున్నట్లు పరిశోధకులు గుర్తించారు. స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మాత్రమే కాకుండా, ఏరోబిక్ వ్యాయామాలు కూడా ఆరోగ్యానికి గణనీయమైన ప్రయోజనాలను అందిస్తున్నా యని అధ్యయనం తెలిపింది. వారానికి 7.5 ఎంఈటీ గంటల కంటే ఎక్కువ స్థాయిలో ఏరోబిక్ శారీరక కార్యకలాపాలు చేసిన వారిలో మరణ ప్రమాదం 26 నుంచి 43 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు వెల్లడైంది. అయితే అత్యంత తక్కువ మరణ ప్రమాదం స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌తోపాటు అధిక స్థాయి ఏరోబిక్ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేసిన వారిలో కనిపించింది.

**మితమైన స్థాయిలోనే చేయాలి..**

వారానికి 30 నుంచి 44 ఎంఈటీ గంటల ఏరోబిక్ వ్యాయామంతోపాటు 60 నుంచి 119 నిమిషాల స్ట్రెంగ్త్ ట్రైనింగ్ చేసిన వారిలో మొత్తం మరణ ప్రమాదం 45 శాతం వరకు తగ్గింది. ఇక వారానికి 45 ఎంఈటీ గంటలకంటే ఎక్కువ ఏరోబిక్ కార్యకలాపాలు చేసిన వారిలో, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ స్థాయి ఏదైనా సరే, మరణ ప్రమాదం 53 నుంచి 58 శాతం వరకు తక్కువగా ఉన్నట్లు అధ్యయనం వెల్లడించింది. అయితే స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌ను వారానికి 120 నిమిషాల కంటే ఎక్కువగా చేయడం వల్ల అదనపు ప్రయోజనాలు కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి, మితమైన స్థాయిలో బలం పెంచే వ్యాయామాలను ఏరోబిక్ కార్యకలాపాలతో కలిపి చేయడం ఆరోగ్యకరమైన జీవనశైలికి సమర్థవంతమైన మార్గమని ఈ అధ్యయనం సూచిస్తోంది.

# మెదడు నాడీ కణాలు సమతుల్యంగా ఉంటేనే వృద్ధాప్యంలో

## ఎలాంటి సమస్యలు రావు.. సైంటిస్టుల అధ్యయనం..

మెదడు ఆరోగ్యాన్ని కాపాడడంలో కొత్త నాడీకణాల ఉత్పత్తి ఎంత ముఖ్యమో తెలిసిందే. అయితే ఈ ప్రక్రియలో కణాల మరణం కూడా కీలక పాత్ర పోషిస్తుందని తాజా పరిశోధన వెల్లడించింది. ఇనుము, ఆక్సిడేటివ్ ఒత్తిడితో సంబంధం ఉన్న ఫెర్రోప్టోసిస్ అనే ప్రత్యేక కణ మరణ ప్రక్రియ మెదడులో సమతుల్యతను కొనసాగించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యాలకు కీలకమైన హిప్పోక్యాంపస్ ప్రాంతంలో కొత్త నాడీకణాల ఉత్పత్తి జరుగుతుంది. ఈ ప్రక్రియను న్యూరోజెనెసిస్ అంటారు. వయస్సు పెరుగుతున్న కొద్దీ ఈ కొత్త కణాల ఉత్పత్తి సహజంగానే తగ్గిపోతుంది. అయితే ఈ తగ్గుదల వెనుక ఫెర్రోప్టోసిస్ కూడా ఒక కారణమని తాజా అధ్యయనం వెల్లడించింది. సెల్ స్టెమ్ సెల్ జర్నల్‌లో ప్రచురితమైన ఈ పరిశోధనలో శాస్త్రవేత్తలు వయోజన ఎలుకల మెదడును పరిశీలించారు. హిప్పోక్యాంపస్‌లోని న్యూరల్ స్టెమ్ సెల్స్ ఎలా విభజించి, పరిపక్వత సాధించి కొత్త నాడీకణాలుగా మారతాయో అధ్యయనం చేశారు. ఈ కొత్త కణాలు నేర్చుకునే సామర్థ్యాన్ని, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయని ఇప్పటికే తెలిసిన విషయమే.

**ఎలుకలో విజయవంతంగా ప్రయోగం..**

అధ్యయనంలో భాగంగా ఫెర్రోప్టోసిస్‌ను అడ్డుకునే సమ్మేళనాలను వృద్ధ ఎలుకలకు అందించారు. దీంతో వాటి మెదడులో కొత్త నాడీకణాల ఉత్పత్తి పెరగడమే కాకుండా, స్థల అవగాహన, జ్ఞాపకశక్తికి సంబంధించిన పరీక్షల్లో మెరుగైన ఫలితాలు కనబరిచినట్లు పరిశోధకులు గుర్తించారు. ఇంతకుముందు జరిగిన మరో పరిశోధనలో సెలీనియం సప్లిమెంట్లు వృద్ధ ఎలుకల్లో కొత్త నాడీకణాల ఉత్పత్తిని పెంచి, మేధో సామర్థ్యాలను



మెరుగుపరిచినట్లు తేలింది. సెలీనియం జీపీఎక్స్4 అనే ప్రోటీన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ ప్రోటీన్ కణాలను ఫెర్రోప్టోసిస్ నుంచి రక్షించే ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. దీంతో సెలీనియం మెదడు కణాలను ఎలా రక్షిస్తుందో అర్థం చేసు కోవడానికి ఫెర్రోప్టోసిస్ ఒక కీలక ఆధారంగా మారిందని పరిశోధకులు తెలిపారు. ఈ అధ్యయనం ప్రకారం ఫెర్రోప్టోసిస్‌ను కేవలం వ్యాధుల సమయంలో జరిగే హానికర ప్రక్రి యగా మాత్రమే చూడలేమని, అది సాధారణ సహజ వ్యవస్థలో భాగమై ఉంటుందని తెలుస్తోంది.

# రిఫ్లెక్సాలజీ నిజంగానే వ్యాధులను తగ్గిస్తుందా..

## దీని వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..

ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసట వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో చాలామంది విశ్రాంతి కోసం వివిధ మార్గాలను అనుసరిస్తున్నారు. వాటిలో పాదాల మసాజ్, రిఫ్లెక్సాలజీ వంటి పద్ధతులు కూడా ప్రముఖంగా మారాయి. పాదాలపై నిర్దిష్ట ప్రాంతాలకు ఒత్తిడి ఇవ్వడం ద్వారా శరీరం ప్రశాంతతను పొందుతుందని నమ్మే ఈ పద్ధతి నిజంగా ఒత్తిడిని తగ్గించడంలో కొంతవరకు సహాయపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. రోజంతా అలసిపోయిన తర్వాత చాలామంది సహజంగానే పాదాలను మసాజ్ చేసుకుంటారు. దీంతో మానసికంగా, శారీరకంగా ఉపశమనం లభించినట్లు అనుభూతి చెందుతారు. దీనికి కారణం పాదాల్లో వేల సంఖ్యలో నరాల చివరలు ఉండటమే. ఈ ప్రాంతాలను మసాజ్ చేయడం లేదా ఒత్తిడికి గురి చేయడం వల్ల మెదడుకు సంకేతాలు చేరి విశ్రాంతి ప్రతిస్పందనలను ప్రేరేపిస్తాయి.

**మానసిక సమస్యల నుంచి రిలీఫ్..**

రిఫ్లెక్సాలజీ సిద్ధాంతం ప్రకారం పాదాల్లోని కొన్ని ప్రత్యేక ప్రాంతాలు శరీరంలోని వివిధ అవయవాలు, వ్యవస్థలతో అనుసంధానమై ఉంటాయి. అందువల్ల ఆ ప్రాంతాలపై ఒత్తిడి కలిగించడం ద్వారా శరీర సమతుల్యత మెరుగుపడుతుందని ఈ పద్ధతిని అనుసరించే వారు భావిస్తారు. అయితే శాస్త్రీయంగా చూస్తే ఈ ప్రయోజనాలు అంతర్గత అవయవాలపై ప్రత్యక్ష ప్రభావం వల్ల కాకుండా నరాల ప్రేరణ కారణంగా కలుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2024లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం రిఫ్లెక్సాలజీ చేయించుకున్నవారిలో ఉద్యోగ సంబంధిత ఒత్తిడి, తాత్కాలిక ఆందోళన స్థాయిలు గణనీయంగా తగ్గినట్లు గుర్తించారు. అయితే ఈ ప్రభావం శాశ్వతంగా ఉండదని, చికిత్స నిలిపివేసిన తర్వాత ఒత్తిడి స్థాయిలు మళ్లీ మునుపటి స్థితికి చేరినట్లు పరిశోధకులు తెలిపారు. పాదాలపై ఒత్తిడి ప్రయోగించినప్పుడు శరీరంలోని పారాసింపథటిక్ నర్వస్ సిస్టమ్ చురుకుగా మారుతుంది. దీనిని సాధారణంగా రెస్ట్ అండ్ డైజెస్ట్ వ్యవస్థగా పిలుస్తారు. ఇది గుండె వేగాన్ని తగ్గించడం, కండరాల ఒత్తిడిని సడలించడం, ప్రశాంతతను ఇది గుండె వేగాన్ని తగ్గించడం, కండరాల ఒత్తిడిని సడలించడం, ప్రశాంతతను కలిగించడం వంటి పనులు చేస్తుంది. దీంతో శరీరానికి మరింత రిలాక్స్‌గా అనిపిస్తుంది.

**ప్రత్యామ్నాయ చికిత్స కాదు..**

పాదాల మసాజ్ వల్ల ఎండార్ఫిన్స్ వంటి ఆనందాన్ని కలిగించే రసాయనాల విడుదల పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి



ఒత్తిడి భావనను తగ్గించి మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రిఫ్లెక్సాలజీ సమయంలో వ్యక్తి తన దృష్టిని ఒకే అంశంపై కేంద్రీకరించడం వల్ల ధ్యానానికి సమానమైన ప్రభావం కూడా కలుగుతుంది. కొన్ని పరిశోధనలు రిఫ్లెక్సాలజీ వల్ల ఒత్తిడి తగ్గడం, నిద్ర నాణ్యత మెరుగుపడటం, విశ్రాంతి భావన పెరగడం వంటి ప్రయోజనాలు ఉంటాయని సూచిస్తున్నాయి. అయితే దీనిని ఆందోళన రుగ్మతలు, డిప్రెషన్ లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలకు ప్రత్యామ్నాయ చికిత్సగా పరిగణించరాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి ఉపశమనంతోపాటు పాదాల మసాజ్ వల్ల రక్త ప్రసరణ కొంత మెరుగుపడటం, కండరాల బిగుతు తగ్గడం, పాదాల నొప్పులు తాత్కాలికంగా తగ్గడం, నిద్ర మెరుగుపడటం వంటి ప్రయోజనాలు కూడా కనిపిస్తాయి. ఎక్కువసేపు నిలబడే, నడిచే లేదా కూర్చొని పనిచేసే వారికి ఇది కొంత శారీరక సౌకర్యాన్ని అందిస్తుంది.

**జాగ్రత్తలు అవసరం..**

అయితే రిఫ్లెక్సాలజీ అన్ని వ్యాధులను నయం అయితే రిఫ్లెక్సాలజీ అన్ని వ్యాధులను నయం చేస్తుందని, శరీరంలోని విషపదార్థాలను తొలగిస్తుందని లేదా అంతర్గత అవయవాల వ్యాధులను నేరుగా చికిత్స చేస్తుందని చెప్పడానికి తగిన శాస్త్రీయ ఆధారాలు లేవు. అందువల్ల దీనిని వైద్య చికిత్సకు దీనిని వైద్య ప్రత్యామ్నాయంగా కాకుండా సహాయక ఆరోగ్య పద్ధతిగా మాత్రమే చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పాదాలకు గాయాలు, ఇన్ఫెక్షన్లు, తీవ్రమైన రక్త ప్రసరణ సమస్యలు, డీప్ వెయిన్ థ్రాంబోసిస్ వంటి సమస్యలు ఉన్నవారు రిఫ్లెక్సాలజీ చేయించుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. అలాగే అధిక ప్రమాదం ఉన్న గర్భధారణ సమయంలో కూడా నిపుణుల సూచనతోనే ఈ పద్ధతిని అనుసరించడం మంచిది. పాదాలపై నిర్దిష్ట ప్రాంతాలకు ఒత్తిడి కలిగించడం వల్ల వ్యాధులు నయమవుతాయని చెప్పలేకపోయినా, ఒత్తిడి తగ్గించడం, విశ్రాంతి కల్పించడం, మానసిక ప్రశాంతతను పెంచడం వంటి ప్రయోజనాలు కలిగే అవకాశం ఉంది. ఆరోగ్యకరమైన ఆహారం, సరిపడా నిద్ర, క్రమం తప్పని వ్యాయామం, ఒత్తిడి నిర్వహణ వంటి మంచి అలవాట్లతో కలిపి రిఫ్లెక్సాలజీని అనుసరిస్తే మొత్తం శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడే ఒక సహాయక సాధనంగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# అల్జీరియాపై మెస్సి హాట్రిక్ గోల్స్

ఫుట్‌బాల్ లెజెండ్ లియోనెల్ మెస్సి తన సుదీర్ఘ కెరీర్‌లో మరో అద్భుతమైన చాప్టర్ యాడ్ చేశాడు. డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను లీడ్ చేస్తూ అల్జీరియాపై 3-0 తేడాతో ఘనవిజయం సాధించడంలో మెస్సి కీ రోల్ ప్లే చేశాడు. 38 ఏళ్ల వయసులో మెస్సి వరల్డ్ కప్ హిస్టరీలోనే ఫస్ట్ ఎవర్ హాట్రిక్ గోల్స్ సాధించి రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో ఫస్ట్ హాఫ్ లో ఒక గోల్ కొట్టిన మెస్సి, సెకండ్ హాఫ్ స్టార్ట్ అయిన కొద్దిసేపటికే సింపుల్ టాప్-ఇన్ తో రెండో గోల్ చేశాడు. ఆ తర్వాత 76వ నిమిషంలో తన ట్రేడ్‌మార్క్ స్టైల్లో మూడో గోల్ పూర్తి చేసి హాట్రిక్ నమోదు చేశాడు. దీంతో ఆరోహెడ్ స్టేడియంలో ఉన్న వేలాది మంది అర్జెంటీనా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు. మెస్సి కెరీర్‌లో ఇది 61వ హాట్రిక్ కాగా అర్జెంటీనా తరఫున 11వ హాట్రిక్ కావడం విశేషం. ఈ ట్రెబుల్ తో వరల్డ్ కప్‌లో వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గోల్స్ చేసిన ప్లేయర్‌గా మెస్సి నిలిచాడు. ఈ మ్యాజికల్ ఈవెనింగ్ మెస్సి లైఫ్ లో చాలా స్పెషల్ గా నిలిచిపోతుంది. మెస్సి 2006 లో జర్మనీ వేదికగా సెర్బియా, మోంటెనెగ్రోపై వరల్డ్ కప్ డెబ్యూ మ్యాచ్ ఆడి గోల్ కొట్టాడు. సరిగ్గా 20 ఏళ్ల తర్వాత అదే రోజున ఈ మైలురాయిని అందుకోవడం విశేషం. అర్జెంటీనా తరఫున 200వ అప్పీయరెన్స్



ఇచ్చిన ఈ ఎనిమిది సార్లు బ్యాలన్ డి ఓర్ విన్నర్, పోర్చుగల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తర్వాత ఐదు వేర్వేరు వరల్డ్ కప్ ఎడిషన్లలో గోల్స్ చేసిన సెకండ్ ప్లేయర్‌గా రికార్డుకెక్కాడు. ఈ హాట్రిక్ తో మెస్సి వరల్డ్ కప్ టోటల్ గోల్స్ సంఖ్య 16కు చేరింది. జర్మనీ లెజెండ్ మిరొస్లావ్ క్లోజ్ చాలా కాలంగా మెయింటైన్ చేస్తున్న ఆల్ టైమ్ గోల్ స్కోరింగ్ (16 గోల్స్) రికార్డును మెస్సి సమం చేశాడు. అర్జెంటీనా డిఫెన్స్ టైటిల్ రేసులో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో మెస్సి ఈ రికార్డును బ్రేక్ చేయడం చాలా ఈజీ అని అనిపిస్తోంది. మెస్సి సృష్టించిన విధ్వంసం వల్ల ఇతర ఫుట్‌బాల్ స్టార్స్ చేసిన అద్భుతాలు మరుగునపడిపోయాయి. ఫ్రాన్స్ ఫార్వర్డ్ ప్లేయర్ కిలియన్ ఎంబాపె సైతం సెనెగల్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసి తన టీమ్‌ను 3-1 తో గెలిపించాడు. ఎంబాపె వరల్డ్ కప్‌లో తన టోటల్ గోల్స్ సంఖ్యను 14కు చేర్చి వెస్ట్ జర్మనీ గ్రేట్ గెరార్డ్ ముల్లర్ సరసన ఫోర్త్ ప్లేస్ లో నిలిచాడు. ఇటు నార్వే స్టార్ ఎర్లింగ్ హాలాండ్ కూడా ఇరాక్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండు గోల్స్ కొట్టి తన టీమ్‌కు 4-1 తో బిగ్ విక్టరీ అందించాడు. కానీ ఆ నైట్ మాత్రం కంప్లీట్‌గా అర్జెంటీనా ఐకాన్ మెస్సినే తన మాయతో హైజాక్ చేశాడు. అర్జెంటీనా టీమ్ కాన్సాస్ సిటీకి వచ్చినప్పటి నుంచి అక్కడ 'మెస్సి మేనియా' పీక్స్‌కు చేరింది. ఆరోహెడ్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నీ మెస్సి ఫ్యాన్స్‌తో కిక్కిరిసిపోయాయి. ఐకానిక్ నంబర్ 10 జెర్సీలు వేసుకున్న వేలాది మంది ఫ్యాన్స్ నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ కు హోమ్ గ్రౌండ్ అయిన ఈ స్టేడియాన్ని బ్లూ అండ్ వైట్ కలర్‌తో నింపేశారు. రోసారియో నుంచి వచ్చిన తమ హీరోను పొగుడుతూ పాటలు పాడుతూ స్టేడియంలో హోరెత్తించారు. అమెరికాలో మెస్సి క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో ఈ మ్యాచ్ ప్రజెంటేషన్ స్పష్టం చేసింది.

# సెంచరీతో ఇషాన్ కిషన్ అరుదైన ఘనత!



టీమిండియా యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ అరుదైన ఘనతను సాధించాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 1000 పరుగుల మైలురాయి అందుకున్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అఫ్గానిస్థాన్‌తో బుధవారం లక్నో వేదికగా జరిగిన రెండో వన్డేలో సెంచరీ చేయడం ద్వారా ఇషాన్ కిషన్ ఈ ఫీట్ సాధించాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి అద్వితీయమైన బ్యాటింగ్ చేసిన ఇషాన్ కిషన్ 71 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇషాన్ కిషన్‌కు ఇది రెండో వన్డే శతకం. 79 బంతుల్లో 14 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 125 పరుగులు చేసి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. శుభ్‌మన్ గిల్‌తో కలిసి మూడో వికెట్‌కు 224 పరుగులు జోడించాడు. అయితే ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ తన 33వ పరుగుతో వన్డేల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందు అతను 28 మ్యాచ్‌ల్లో 967 పరుగులు చేశాడు. అయితే 966 బంతుల్లోనే ఇషాన్ కిషన్ 1000 పరుగులు చేయడం గమనార్హం. వన్డేల్లో అతి తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన భారత ఆటగాళ్ల జాబితాలో ఇషాన్ కిషన్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ జాబితాలో హార్దిక్ పాండ్యా, కేదార్ జాదవ్, కపిల్ దేవ్, శుభ్‌మన్ గిల్, ఎంఎస్ ధోనీ ఇషాన్ కిషన్ కంటే ముందు వరుసలో ఉన్నారు. ఇషాన్ కిషన్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా శతకంతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌లో భారత్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. వన్డేల్లో అఫ్గానిస్థాన్‌పై అత్యంత వేగంగా సెంచరీ నమోదు చేసిన మూడో బ్యాటర్‌గా కూడా ఇషాన్ కిషన్ నిలిచాడు. ఇయాన్ మోర్గాన్, రోహిత్ శర్మ మాత్రమే ఈ జాబితాలో ఇషాన్ కిషన్ కంటే ముందున్నాడు.

# వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించాల్సింది



మైదానంలో గొడవకు దిగిన టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందని మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. ఓ మ్యాచ్ ఆడినవ్వకుండా పక్కన పెట్టి అతనికి గుణపాఠం చెప్పాల్సిందని అభిప్రాయపడ్డాడు. ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక-ఏతో ఉత్కంఠగా జరిగిన గత మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. సూపర్ ఓవర్ అనంతరం ఎగతాళి చేసిన శ్రీలంక ఆటగాడిని వైభవ్ సూర్యవంశీ నెట్టేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించిన సంజయ్ మంజ్రేకర్.. అఫ్గానిస్థాన్-ఏతో జరిగిన మ్యాచ్‌కు వైభవ్ సూర్యవంశీని పక్కన పెట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'నేను గనుక భారత్-ఏ జట్టుకు కోచ్ లేదా మేనజర్‌గా ఉండి ఉంటే.. అఫ్గానిస్థాన్ ఏ జట్టుతో జరిగిన మ్యాచ్ నుంచి వైభవ్ సూర్యవంశీని కచ్చితంగా తొలగించేవాడిని. ఎంత రెచ్చగొట్టినప్పటికీ.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మైదానంలో భౌతికంగా గొడవపడటం ఆమోదయోగ్యం కాదు. 'అని సంజయ్ మంజ్రేకర్ ట్వీట్ చేశాడు. శ్రీలంక ఆటగాడు విషెన్ హాలంబకే హద్దులు ధాటాడని, శ్రీలంక విజయానంతరం ఇంటికి వెళ్లు.. ఇది ఐపీఎల్ కాదని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడని వార్తలు వచ్చినా.. వైభవ్ సూర్యవంశీ తీరును సంజయ్ మంజ్రేకర్ తప్పుబట్టాడు. అతను క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ప్రవర్తించాడని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ అందుకున్న వైభవ్ సూర్యవంశీ టీమిండియా పిలుపు కూడా అందుకున్నాడు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత జట్టులో చోటు దక్కించుకున్నాడు. తద్వారా టీమిండియాకు ఎంపికైన అతి పిన్నవయస్కుడిగా సచిన్ టెండూల్కర్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. అయితే భారత్-ఏ తరఫున నాలుగు మ్యాచ్‌ల్లో అతను ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేదు. 14, 44, 21, 38 పరుగులే చేశాడు. అఫ్గానిస్థాన్-ఏతో మ్యాచ్‌లో రెండు లైఫ్స్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ విఫలమైనా భారత్-ఏ 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు అర్హత సాధించింది.



# నెదర్లాండ్స్‌పై టీమిండియా మహిళల విశ్వరూపం

**- వరల్డ్ కప్ హిస్టరీలో మరో భారీ స్కోర్ నమోదు..**

మహిళల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో పరుగుల సునామీ కురుస్తోంది. మైదానంలోకి దిగితే చాలు సిక్సర్లు, ఫోర్ల వర్షంతో బ్యాటర్లు స్టేడియాలను హోరెత్తిస్తున్నారు. తాజాగా ఇంగ్లాండ్, భారత్ జట్లు సృష్టించిన సునామీతో ఐసీసీ ఉమెన్స్ టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ల రికార్డులు మారిపోతున్నాయి. మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా ఇంగ్లాండ్ ఉమెన్స్ టీమ్ సరికొత్త రికార్డు సృష్టించింది. 2026 జూన్ 12న బర్మింగ్‌హామ్ వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ బ్యాటర్లు లంక బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టారు. నిర్ణీత 20 ఓవర్లలో కేవలం ఒకే ఒక్క వికెట్ కోల్పోయి ఏకంగా 219 పరుగుల భారీ స్కోరు సాధించారు. ఓవర్ కి 10.95 రన్ రేట్‌తో సాగిన ఈ ఇన్నింగ్స్ ఉమెన్స్ క్రికెట్ హిస్టరీలోనే ఒక మైలురాయిగా నిలిచిపోయింది. బౌండరీల వర్షం కురిపించిన ఇంగ్లాండ్ టీమ్, ఆ మ్యాచ్‌లో ఘనవిజయం సాధించి చరిత్ర పుటల్లోకెక్కింది.



# సెనెగల్‌పై ఫ్రాన్స్ ఘన విజయం

ఫిఫా వరల్డ్ కప్ 2026 గ్రూప్ దశలో భాగంగా న్యూజెర్సీ వేదికగా జరిగిన పోరులో ఫ్రాన్స్ 3-1 తేడాతో సెనెగల్‌పై ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో మెరిసిన ఎంబాపె, జట్టును గెలిపించడమే కాకుండా ఫుట్‌బాల్ దిగ్గజాల రికార్డులను తిరగరాస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఫస్టాఫ్‌లో సెనెగల్ జట్టు ఫ్రాన్స్‌కు గట్టి సవాలు విసిరింది. కానీ, సెకండాఫ్‌లో ఎంబాపె వ్యూహంతో ఫ్రాన్స్‌ను విజయం వరించింది. సెనెగల్ జట్టు చాలా పక్కా ప్రణాళికతో బరిలోకి దిగింది. ఫ్రాన్స్ కెప్టెన్ కిలియన్ ఎంబాపెను కట్టడి చేయడమే లక్ష్యంగా ఆడింది. ఫలితంగా ఫస్టాఫ్ ముగిసేసరికి ఎంబాపె కేవలం 14 సార్లు మాత్రమే బంతిని తాకగలిగాడు. దీనితో మొదటి 45 నిమిషాల ఆట ఒక గోల్ నమోదు కాకుండానే ముగిసింది. ఇక సెకండాఫ్‌లో ఫ్రాన్స్ జట్టు పక్కా వ్యూహంతో మైదానంలోకి అడుగుపెట్టింది. ఎంబాపె ఒక్కసారిగా తన వేగాన్ని పెంచాడు. 66వ నిమిషంలో జూల్స్ కౌండే నుంచి అందిన ఒక అద్భుతమైన త్రూ-బాల్‌ను ఎంబాపె ఆధీనంలోకి తీసుకున్నాడు. అంతవరకు పెనాల్టీ బాక్స్‌లో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడిన ఎంబాపె ఈసారి మాత్రం ఎలాంటి పొరపాటు చేయలేదు. అత్యంత చాకచక్యంగా బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపి ఫ్రాన్స్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. తొలి గోల్ వచ్చిన ఉత్సాహంలో ఫ్రాన్స్ మరింత దూకుడు పెంచింది. కొద్దిసేపటికే బ్రాడ్లీ బార్కోలా మరో గోల్ సాధించాడు. దీంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2-0కు చేరింది. మ్యాచ్ దాదాపు ముగింపునకు వచ్చేసింది అనుకుంటున్న తరుణంలో, ఇంజూరీ టైమ్‌లో సెనెగల్ ప్లేయర్ గోల్‌గా మలిచాడు. దీంతో స్కోరు 2-1 గా మారి మ్యాచ్‌లో ఒక్కసారిగా ఉత్కంఠ పెరిగింది. దీంతో ఆ మ్యాచ్ డ్రా అవుతుందేమోనన్న ఆందోళనలో ఫ్రాన్స్ అభిమానులు ఉన్నారు. అయితే సెనెగల్ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. ఫ్రాన్స్ ఎదురుదాడికి దిగింది. ఎంబాపె కొట్టిన లాంగ్-రేంజ్ షాట్ నెట్‌లోకి దూసుకెళ్లింది. ఈ అద్భుతమైన గోల్‌తో ఫ్రాన్స్ 3-1తో విజయాన్ని ఖరారు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో సాధించిన రెండు గోల్స్ ద్వారా కిలియన్ ఎంబాపే ప్రపంచకప్ చరిత్రలో సరికొత్త మైలురాళ్లను అధిగమించాడు. ఫ్రాన్స్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఇప్పటివరకు ఒలివియర్ గిరౌడ్ పేరిట ఉన్న రికార్డును ఎంబాపె బద్దలు కొట్టాడు. గిరౌడ్ 137 మ్యాచ్‌ల్లో 57 గోల్స్ సాధించగా, ఎంబాపే కేవలం 99 మ్యాచ్‌ల్లోనే 58 గోల్స్ మార్కును అందుకొని ఫ్రాన్స్ ఆల్-టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు ముందు ఎంబాపె ప్రపంచకప్‌లలో 12 గోల్స్‌తో బ్రెజిల్ లెజెండ్ పెలే సరసన ఉన్నాడు. కానీ ఈ మ్యాచులో చేసిన రెండు గోల్స్‌తో పెలేను, అలాగే అర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీని వరల్డ్ కప్ ఆల్-టైమ్ స్కోరింగ్ చార్ట్‌లో వెనక్కి నెట్టేశాడు. ప్రపంచకప్ టోర్నమెంట్లలో ఫ్రాన్స్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన దిగ్గజ ఆటగాడు జస్ట్ ఫాంటైన్ రికార్డును సైతం అధిగమిస్తూ, ఎంబాపే తన ఖాతాలో 14 వరల్డ్ కప్ గోల్స్ వేసుకున్నాడు. ఈ ఘనతతో అతను ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన జర్మనీ ఆటగాడు మిరోస్లావ్ క్లోజ్ (16 గోల్స్) ఆల్-టైమ్ రికార్డుకు కేవలం రెండు గోల్స్ దూరంలో నిలిచాడు. సెనెగల్‌పై విజయం తర్వాత ఆ జట్టు కెప్టెన్, స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రపంచకప్ లాంటి సుదీర్ఘ ప్రయాణానికి తమ జట్టు పూర్తిగా సిద్ధంగా ఉందని ప్రకటించాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఎంబాపె తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టాడు. "టోర్నమెంట్‌ను విజయంతో ప్రారంభించడం ఎప్పుడూ చాలా ముఖ్యం. మా ముందున్న మార్గం చాలా పెద్దది. కానీ మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాం," అంటూ జట్టులో సరికొత్త జోష్ నింపాడు.

# అఫ్ఘాన్‌పై భారత్ భారీ స్కోరు..!

అఫ్ఘానిస్థాన్‌తో లక్నోలో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ బ్యాటింగ్‌లో రెచ్చిపోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (154), ఇషాన్ కిషన్ అద్భుత సెంచరీలతో కదంతొక్కడంతో టీమిండియా 49.5 ఓవర్లలో 402 పరుగుల భారీ స్కోరు సాధించింది. రోహిత్ శర్మ 48 పరుగులతో రాణించగా, యశస్వి జైస్వాల్ (4) నిరాశపరిచాడు. ఇషాన్ కిషన్ ఆఖరిలో టీ20 తరహాలో బ్యాటింగ్ చేసి సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. అఫ్ఘాన్ బౌలర్లలో నంగియాలై కరోటే 4 వికెట్లు పడగొట్టాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న రెండో వన్డేలో భారత్ భారీ స్కోరు చేసింది. లక్నో వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన అఫ్ఘానిస్థాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో టీమిండియా ఫస్ట్ బ్యాటింగ్‌కు దిగింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఇషాన్ కిషన్ సెంచరీలతో భారత్.. భారీ స్కోరు చేసింది. 49.5 ఓవర్లలో 402 పరుగులకు ఆలౌట్ అయింది. రోహిత్ శర్మ 39 బంతుల్లో 48 రన్స్ చేసి సత్తాచాచాడు. రెగ్యులర్‌గా ఓపెనింగ్ స్థానంలో వచ్చే శుభ్‌మన్ గిల్.. తన ప్లేసును యశస్వి జైశ్వాల్‌కు త్యాగం చేశాడు. అయితే జైశ్వాల్ మాత్రం తనకు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. 9 బంతుల్లో 4 రన్స్ మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అదరగొట్టాడు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన అతడు.. ఇవాళ్టి మ్యాచ్‌లోనూ శతక్కొట్టి వరుసగా రెండో సెంచరీని నమోదు చేశాడు. 110 బంతుల్లో 154 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ (39 బంతుల్లో 48 రన్స్) క్రీజులో ఉన్నంత సేపు ధాటిగా



ఆడాడు. రోహిత్ ఔట్ అయ్యాక వచ్చిన ఇషాన్ కిషన్.. మెరుపు బ్యాటింగ్‌తో అదరగొట్టాడు. హాఫ్ సెంచరీ చేసేవరకు సుమారు 100 స్ట్రైక్ రేట్‌తో రన్స్ చేసిన అతడు.. ఆ తర్వాత టీ20 క్రికెట్ తరహాలో రెచ్చిపోయాడు. ఏడా పెడా ఫోర్లు సిక్సర్లతో అదరగొట్టాడు. తొలి 52 బంతుల్లో 50 రన్స్ చేసిన ఇషాన్.. ఆ తర్వాత ఎదుర్కొన్న 27 బంతుల్లో ఏకంగా 75 పరుగులు రాబట్టాడు. దీంతో టీమిండియా భారీ స్కోరు దిశగా అడుగులు వేసింది. అయితే సెంచరీ హీరోలు ఇద్దరు చివర్లో ఔట్ కావడంతో స్కోరు బోర్డు కాస్త నెమ్మదించింది. చివరకు 49.5 ఓవర్లలో భారత్.. 402 పరుగులకు ఆలౌట్ అయింది. అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో కరోటీ 4, రషీద్ ఖాన్ 3 వికెట్లు తీయగా.. ఘజన్‌ఫర్, సలీమ్ సఫీ ఒక్కో వికెట్ తీశారు. ప్రస్తుతం భారత్ సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి ఉంది.

## ఆల్ఫా ట్రైలర్ విడుదల




యష్ రాజ్ ఫిల్మ్స్ ప్రతిష్ఠాత్మక స్పై యూనివర్స్ నుంచి వస్తున్న మోస్ట్ అవేటెడ్ చిత్రం 'ఆల్ఫా' అధికారిక ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఆలియా భట్, శర్వరీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌కు శివ్ రావైల్ దర్శకత్వం వహించారు. బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'ఆల్ఫా' చిత్రం వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో వస్తున్న మొట్టమొదటి మహిళా ప్రధాన స్పై యాక్షన్ థ్రిల్లర్ కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ట్రైలర్‌లో భారతదేశపు తదుపరి తరం సైనికులను తయారు చేసే రహస్య ప్రోగ్రామ్ 'ఆల్ఫా' చుట్టూ కథ తిరుగుతున్నట్లు చూపించారు. 'గొర్రెలా కాదు? తోడేలులా జీవించాలి' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంటోంది. ఇక ట్రైలర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపించారు. శర్వరీతో కలిసి భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, గూఢచర్యం, హెవీ కాంబాట్ ట్రైనింగ్ సన్నివేశాలు హైలైట్‌గా నిలిచాయి. 'ది రైల్వే మెన్' ఫేమ్ శివ్ రావైల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మాణంలో యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం 2026 జూలై 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

------

## మా ఇంటి బంగారంలో సమంత పవర్‌ఫుల్ రోల్

టాలీవుడ్ నటి సమంప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' విడుదలకు ముందే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. జూన్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న ఈ యాక్షన్ డ్రామా, రిలీజ్‌కు ముందే పెట్టిన పెట్టుబడిని పూర్తిగా రికవరీ చేసుకొని లాభాల బాట పట్టింది. ఈ విషయాన్ని 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై చిత్ర నిర్మాత హిమాంక్ దువ్వూరు అధికారికంగా ప్రకటించారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాను రూ. 25 కోట్ల నుంచి రూ. 30 కోట్ల మధ్య బడ్జెట్‌తో నిర్మించారు. అయితే థియేట్రికల్, నాన్-థియేట్రికల్ (ఓటీటీ, శాటిలైట్) హక్కులకు మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడటంతో, అన్ని డీల్స్ రిలీజ్ వారంలోనే విజయవంతంగా క్లోజ్ అయినట్లు తెలుస్తుంది. ఫలితంగా సినిమా విడుదలకు ముందే సేఫ్ జోన్‌లోకి వచ్చేసింది. ప్రస్తుత మార్కెట్‌లో ఒక మహిళా ప్రధాన తెలుగు చిత్రానికి ఇంతటి క్రేజ్ రావడం బలమైన కమర్షియల్ సిగ్నల్ అని చిత్ర బృందం పేర్కొంది. ఈ సందర్భంగా నిర్మాత హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ సినిమా స్క్రీన్‌పైకి రాకముందే పూర్తి పెట్టుబడిని రికవర్ చేయడం 'మా ఇంటి బంగారం'పై మార్కెట్‌కు ఉన్న నమ్మకానికి నిదర్శనం. సమంత పవర్‌ఫుల్ ప్రెజెన్స్, మా కథపై మేం పెట్టుకున్న నమ్మకం ఈ రోజు కమర్షియల్‌గా రిఫ్లెక్ట్ అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ సమంతతో 'జబర్దస్త్', 'ఓ బేబీ' తర్వాత నాకు ఇది మూడో సినిమా. నాపై నమ్మకంతో తనే ఈ ప్రాజెక్ట్‌ను నా దగ్గరకు తీసుకువచ్చింది. జూన్ 19న థియేటర్లలో మీరు సమంతను పది రెట్లు ఎక్కువ పవర్‌ఫుల్‌గా చూస్తారు. ఇది నా ప్రామిస్ అంటూ చెప్పుకోచ్చింది. 2023లో వచ్చిన 'ఖుషి' చిత్రం తర్వాత సమంత పూర్తిస్థాయిలో వెండితెరపై కనిపించనున్న చిత్రమిదే. 2024లో వరుణ్ ధావన్‌తో కలిసి 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్‌లో మెరిసిన ఆమె, 2025లో తన సొంత నిర్మాణంలో వచ్చిన 'శుభం' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించారు. మళ్లీ మూడేళ్ల తర్వాత థియేటర్లలో ఆమె నటిస్తున్న లీడ్ రోల్ మూవీ కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

ఇదిలావుంటే సమంత ప్రస్తుతం గర్భవతి అన్న వార్త ఇప్పుడు అభిమానుల్లో ఆనందం నింపుతోంది. అయితే దీనిపై అటువైపు నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

----------------






## లాయర్ పాత్రలో కీర్తి సురేశ్

### జులై 24న విడుదల కానున్న సత్తియవాన్ సావిత్రి

ప్రవీణ్ ఎస్. విజయ్ దర్శకత్వంలో, కథానాయిక కీర్తి సురేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కోర్టు రూమ్ డ్రామా చిత్రం 'సత్తియవాన్ సావిత్రి' విడుదల తేదీ ఖరారైంది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని కీర్తి తన ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. ఈ సందర్భంగా పంచుకున్న పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇందులో కీర్తి సురేశ్ న్యాయవాదిగా ప్రత్యర్థిని సవాల్ చేస్తున్నట్లు కన్పించింది. ఈ పోస్టర్‌పై అభిమానులు స్పందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. మరో పవర్‌ఫుల్ పాత్రలో కీర్తిని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామంటూ కామెంట్లు పెట్టారు. ఈ చిత్రం గురించి దర్శకుడు ప్రవీణ్ ఎస్ విజయ్ ఇటీవల మాట్లాడుతూ.. 'న్యాయానికీ, చట్టానికీ మధ్య తేడా ఉంటుంది. తన భర్త కేసులో భాగమైన సావిత్రి అనే న్యాయవాది కథే ఈ చిత్రం. ఆమె న్యాయం కోసం పోరాడుతుంటే, ఆమె సీనియర్‌కు మాత్రం చట్టమే ముఖ్యం. పరిస్థితుల కారణంగా ఆమె తన సీనియర్‌తోనే తలపడాల్సి వస్తుంది' అని తెలిపారు. 'హార్ట్ బీట్' ఫేమ్ చారుకేశ్ ఇందులో కీర్తి భర్తగా నటిస్తున్నారు. ఇక కీర్తి తదుపరి ఓ భారీ బ్జడెట్ రొమాంటిక్ థ్రిల్లర్ కోసం ప్రముఖ దర్శకుడితో చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ భారీస్థాయిలో రూపొందనుందని, ఇప్పటివరకు చేయని జోనర్‌లో ఆమె కనిపించనున్నారని టాక్. అటు కీర్తి, రాజ్‌కుమార్ రావ్ జంటగా నటించిన 'రఫ్తార్' చిత్రం కూడా విడుదల కానుంది.

--------

## మరింత మెరుగ్గా సింగ్ గీతం గ్రాఫిక్స్




ప్రముఖ దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నాగ్ అశ్విన్ నిర్మించిన తాజా చిత్రం 'సింగ్ గీతం' జూన్ 12న థియేటర్లలో విడుదలైంది. ఈ సినిమా క్షి రిలీజ్‌లో కొన్ని కీలక మార్పులు చేసినట్లు నాగ్ అశ్విన్ తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.'ఈ సినిమా ఓటీటీ వెర్షన్.. థియేటర్ వెర్షన్ కంటే భిన్నంగా ఉంటుంది' అని నాగ్‌అశ్విన్ వెల్లడించారు. నిర్మాణదశ చివర్లో ఎదురైన సవాళ్ల గురించి ఆయన ప్రస్తావిస్తూ.. క్లైమాక్స్‌లోని కంప్యూటర్ గ్రాఫిక్స్ ఇంకా మెరుగ్గా ఉండాల్సిందని అనిపించింది. డిజిటల్ విడుదలకు ముందు, గ్రాఫిక్స్‌ని మరింత మెరుగు పరచడానికి మా బృందం యోచిస్తోంది. ఈ చిత్రాన్ని కొన్ని దశాబ్దాల పాటు ప్రేక్షకులు డిజిటల్ వేదికగా ఆదరిస్తూనే ఉంటారు. అందుకే భవిష్యత్తు రోజులకు అనుగుణంగా సాంకేతిక మార్పులు చేయాలని భావించాం' అని పేర్కొన్నారు. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. కథానాయకుడు విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో మెరిశారు. ఈ చిత్ర డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక 'నెట్‌ఫ్లిక్స్‌కి విక్రయించినట్లు సమాచారం. అయితే దీనిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. అందువల్ల ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టొచ్చని తెలుస్తోంది.

----------------

## భారత్‌కు క్రిస్టోఫర్ నోలన్ రాక.. ముంబైలో 'ది ఒడిస్సీ' గ్రాండ్ ప్రీమియర్




ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు, ముఖ్యంగా భారతీయ ప్రేక్షకులకు ఇది ఒక శుభవార్త. 'ఒపెన్‌హైమర్', 'ఇంటర్‌స్టెల్లార్', 'ఇన్‌సెప్షన్', 'ది డార్క్ నైట్' వంటి అద్భుతమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న దిగ్గజ హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తొలిసారిగా భారత్‌లో అడుగుపెట్టనున్నారు. తన సరికొత్త చిత్రం 'ది ఒడిస్సీ' ప్రీమియర్ కోసం ఆయన జులైలో ముంబైకి రానున్నట్లు యూనివర్సల్ పిక్చర్స్ ఇంటర్నేషనల్ అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి నోలన్‌తో పాటు ఆ చిత్రంలో నటించిన ఆస్కార్ విజేత మ్యాట్ డామన్, ప్రముఖ నటుడు టామ్ హాలండ్, ఆస్కార్ అవార్డు గ్రహీత, నిర్మాత ఎమ్మా థామస్ కూడా హాజరుకానున్నారు. క్రిస్టోఫర్ నోలన్ సినిమా ఒకటి భారతదేశంలో ప్రీమియర్ జరుపుకోవడం ఇదే మొదటిసారి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా జులై 17న థియేటర్లలోకి రానుంది.'ది ఒడిస్సీ' గ్లోబల్ ప్రీమియర్ టూర్‌లో భాగంగా లండన్, పారిస్, న్యూయార్క్ వంటి ప్రధాన నగరాలతో పాటు ముంబైని కూడా అధికారికంగా ఎంపిక చేయడం భారతీయ మార్కెట్‌కు ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తోంది. హోమర్ రచించిన ఇతిహాసం 'ఒడిస్సీ' ఆధారంగా ఈ చిత్రాన్ని నోలన్ తెరకెక్కించారు. ట్రాయ్ పతనం తర్వాత ఒడిస్సియస్ పదేళ్లపాటు తన ఇంటికి తిరిగి వెళ్లే ప్రయాణాన్ని ఈ చిత్రంలో అద్భుతంగా చూపించనున్నారు.ఈ సినిమాకు ఒక ప్రత్యేకత ఉంది. సరికొత్త ఐమ్యాక్స్ (×హీూశ) ఫిల్మ్ టెక్నాలజీని ఉపయోగించి పూర్తిగా ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరించిన మొట్టమొదటి ఫీచర్ ఫిల్మ్ ఇదే కావడం విశేషం. ముంబైలోని ఫీనిక్స్ పల్లాడియంలో ఉన్న పీవీఆర్ ఐకాన్ ఐమ్యాక్స్ థియేటర్‌లో ఈ ప్రీమియర్ వేడుక జరగనుంది.ఈ చిత్రంలో మ్యాట్ డామన్, టామ్ హాలండ్‌లతో పాటు ఆన్ హాత్వే, రాబర్ట్ ప్యాటిన్సన్, లుపిటా యోంగో, జెండాయా, చార్లీజ్ థెరాన్ వంటి భారీ తారాగణం నటించింది. నోలన్, ఎమ్మా థామస్ తమ సింకోపీ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే భారతదేశంలోని పలు సినిమా థియేటర్లలో 'ది ఒడిస్సీ' ఐమ్యాక్స్ వెర్షన్ కోసం అడ్వాన్స్ టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. భారత గడ్డపై జరుగుతున్న అతిపెద్ద హాలీవుడ్ ఈవెంట్‌లలో ఒకటిగా ఈ ప్రీమియర్ నిలవనుంది.

## నవ్వుల వెనుక తీవ్ర వేదన.. నటి సంచిత మృతిపై స్నేహితురాలి కీలక వ్యాఖ్యలు



ప్రముఖ టెలివిజన్ నటి, 22 ఏళ్ల సంచిత ఉగలే ఆత్మహత్య ఘటన బాలీవుడ్ టీవీ రంగాన్ని పెను విషాదంలో ముంచింది. జూన్ 14న నాలాసోపారా ఈస్ట్‌లోని తన నివాసంలో బెడ్‌రూమ్ సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆమె తనువు చాలించింది. అయితే, చనిపోవడానికి ముందు సంచిత ఎదుర్కొన్న తీవ్ర మానసిక క్షోభను ఆమె ఆప్తమిత్రురాలు, నటి గీతాంజలి, సంచిత కజిన్ ఆకాష్ సతీశ్ ఉగలే మీడియా ముందు బయటపెట్టారు.నటి గీతాంజలి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సంచిత గత జనవరి నుంచి తీవ్రమైన డిప్రెషన్ (మానసిక ఒత్తిడి), ఇన్సోమ్నియా (నిద్రలేమి సమస్య)తో పోరాడుతోందని వెల్లడించింది. "ఆమె గత కొన్ని నెలలుగా అస్సలు నిద్రపోవడం లేదు. మానసిక వేదన భరించలేక.. 'నాకు చనిపోవాలని ఉంది' అంటూ నాతో తరచూ అనేది" అని గీతాంజలి కన్నీరు పెట్టుకుంది. సంచిత తీవ్ర మానసిక స్థితిపై తన వద్ద కొన్ని వాట్సాప్ సందేశాల ఆధారాలు ఉన్నాయని, వాటిని కేవలం పోలీసుల విచారణలోనే అందజేస్తానని స్పష్టం చేసింది. అలాగే, సంచితకు ఎలాంటి వ్యక్తిగత ప్రేమ వ్యవహారాలు లేవని, దయచేసి పుకార్లను నమ్మవద్దని కోరింది.మరోవైపు సంచిత కజిన్ ఆకాష్ ఉగలే, ఆమె తండ్రి మచ్చింద్ర ఉగలే పరిశ్రమలోని కొందరు వ్యక్తులపై సంచలన ఆరోపణలు చేశారు. కాస్టింగ్ సర్క్యూట్‌కు చెందిన కొందరు ఏజెంట్లు సంచితను నిరంతరం మానసిక వేధింపులకు గురిచేశారని ఆకాష్ ఆరోపించారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఇండస్ట్రీలో రాణించాలని చూస్తున్న తన సోదరిని టార్గెట్ చేసి టార్చర్ పెట్టారని, అందుకే ఆమె డిప్రెషన్‌లోకి వెళ్లిపోయిందని వాపోయారు. జూన్ 14న నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణించిన రోజే సంచిత కూడా చనిపోవడం, ఆమె చివరి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లలో దీనికి సంబంధించిన కొన్ని సింబాలిక్ సూచనలు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com